SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.



ఆంధ్రపత్రిక

302258

Regd No H. 506. FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 315



విజయవాడ, శనివారం 20-2-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

ఒరిస్సా శాసనసభ కాంగ్రెస్ నాయకుడుగా త్రిపాఠి ఏకగ్రీవ ఎన్నిక

కాంగ్రెస్ కార్యదర్శి మనేన్ ప్రకటన

ముందుగా పార్టీ సభ్యుల అభిప్రాయం సేకరించిన పిమ్మట ఫలితం వెల్లడి: ఒకటి రెండు రోజుల్లో కొత్త మంత్రివర్గం ప్రమాణం స్వీకరిస్తుందని త్రిపాఠి ప్రకటన

భువనేశ్వర్, ఫిబ్రవరి 19

పదవీ విరమణ చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రాకు రాజకీయ వారసుడుగా శ్రీ కమలాపతి త్రిపాఠీ ఒరిస్సా శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకుడుగా నేటిరాత్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. మనేన్ ఈ విషయం పత్రికా విలేకరులకు తెలుపుతూ నాయకత్వానికి పోటీ జరుగలేదనీ, శాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశం స్నేహపూరితి వాతావరణంలో కొనసాగిందనీ చెప్పారు.

తాము పార్టీ సమిష్టి అభిప్రాయం తెలుసుకున్నామని, అది శ్రీ త్రిపాఠికి అనుకూలంగా ఉన్నదని కూడా ఆయన చెప్పారు. అయితే పోటీ చేసిన మరొక అభ్యర్థి పేరు ఏమిటో చెప్పడానికి ఆయన నిరాకరించారు.

శ్రీ త్రిపాఠి పేరును పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గదాధర్‌దత్తా ప్రతిపాదించగా, తిరుగుబాటు వర్గం ప్రముఖుడు శ్రీ బినమాలి పట్నాయక్ బలపరచారు.

ముఖ్య మంత్రి పదవికి ఎన్నికైన శ్రీ త్రిపాఠితమ మంత్రి వర్గం ఏర్పరుగాని, ఎల్లుండి గాని ప్రమాణ స్వీకారం చేయగలరని ఆ తరువాత పత్రికా విలేకరులకు చెప్పారు.

ప్రస్తుత ప్రభుత్వ విధానాలను తాము కొనసాగించగలమని కూడా ఆయన తెల్పారు.

ఎన్నిక అనంతరం శ్రీ త్రిపాఠిని, శ్రీ పవిత్ర మోహన్‌ప్రధాన్ అభినందించారని శ్రీ మనేన్ వెల్లడించారు. (శాసన సభ పార్టీ నాయకత్వానికి తాము పోటీ చేయదలచినట్లు శ్రీ ప్రధాన్ ఇదివరలో ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు)

శాసన సభా కాంగ్రెసు పార్టీ సమావేశానికి మొత్తం 85 మంది సభ్యులలో 82 మంది హాజరయ్యారు. సమావేశం సుమారు రెండు గంటలపాటు కొనసాగింది.

అంతకు ముందు శ్రీ బిరేన్‌మిత్రా సమర్పించిన రాజీనామాను "గత్యంతరం లేక ఆమోదిస్తున్న" ట్లు పార్టీ పేర్కొన్నది.

—:o:—

గోదావరి ఆనకట్ట బీటలు

మిత్రా సంఘం చేత నిఖీ

రాజమండ్రి, ఫిబ్రవరి 19 : శ్రీ వి. సి. మిత్రా నాయకత్వాన గల వరద నిరోధక నిపుణుల సంఘం గత రెండు రోజులనుంచి తూర్పు, పశ్చిమ గోదావరి డెల్టా ప్రాంతాలలో పర్యటించింది.

శ్రీ మిత్రా, ఇతర సభ్యులు శ్రీయుతులు జోగ్లేకర్, భోరా, అనందరావుగారలు, రాష్ట్ర చీఫ్ ఇంజినీర్ శ్రీ తాలు మల్లారెడ్డి, ప్రభుత్వములో కలసి పర్యటన జరిపి నిన్న ధవళేశ్వరం వచ్చారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ మిత్రా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కొల్లేరు, ఏలేరు, అమలాపురం, లొల్ల, ఒక్కచోటు ప్రాంతాలలో వరద లీభత్సం గురించి తనకు వినతి పత్రాలు యిచ్చారని చెప్పారు.

ప్రమ తం ఆనకట్టవద్ద బరాజ్ నిర్మించాలని కోరుతూ శ్రీ పుణ్యమూరు ల తమ్మిరాజు చదివిన పత్రం సమర్పించారు.

ఆనకట్టకు పడిన బీటలను నిపుణుల సంఘం సభ్యులు తనిఖీ చేశారు. 30 అడుగుల లోతు నుంచి మట్టిని తీసి తనిఖీ చేశారు. దానిని పరిశీలార్థం పూనా, హైదరాబాద్ పంపుతారు. శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య శ్రీ మూరి రాజు నిపుణుల సంఘం వారి పర్యటనలో పాల్గొన్నారు. స్వ వి.

వస్తువుల సప్లయి వచ్చేఏడు మెరుగు

ఆర్థికమంత్రి కృష్ణమాచారి అభిప్రాయం: ధరలు తగ్గవచ్చునికూడా విశ్వాసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :

రానున్న సంవత్సర కాలంలో వివిధ వస్తువుల సరఫరా మెరుగుపడగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ 1964 65 సంవత్సర ఆర్థిక పరిస్థితిపై సమీక్షను పార్లమెంటుకు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు సమర్పించారు.

ఆర్థిక విభాగాలు, ద్రవ్య వినియోగం విషయాలలో అప్రమత్తత కొనసాగిస్తే ఏడాదిలో "మొత్తం అవసరాలు, సరఫరా ముఖ్య సమస్యలు చక్కదిద్దగలదు. ధరలపై ప్రస్తుతం ఉన్న ఒత్తిడులు తగ్గగలవు" అని ఆ పత్రము పేర్కొంటున్నది.

వ్యవసాయరంగంలో అనుకూల పరిస్థితిని ప్రస్తావిస్తూ, బాగున్న, పిడుగుపాటు రవాణా సదుపాయాల కొరత నిర్వాదగలదనే భయానికి హేతువేదీ లేదని సమీక్ష పేర్కొంటున్నది. అత్యంత అవశ్యకమైన సరుకులలో ఉక్కు, పెట్రోలియం సంబంధమైన ఉత్పత్తులు, రసాయనిక ఎరువుల, సీమెంటు ఉత్పాదనా పెరుగుదల పెంపొందించడంవల్ల సరఫరా పరిస్థితి వచ్చే సంవత్సర కాలంలో మెరుగు పడగలదని ఈ సమీక్ష వివరిస్తున్నది.

తృతీయ ప్రణాళికాకాలంలో ప్రభుత్వ రంగం మొత్తం పెట్టుబడి మొదట నిర్ణయించిన 7500 కోట్ల పరిమితిని మించి 8000 కోట్ల రూపాయలకు పెరిగినది. వ్యవసాయ రవాణారంగాలలో అదనపు ఖర్చు ఈ మెరుగుదలకు కారణం. ధరల పెరుగుదలను ధృష్టిలో ఉంచుకొన్నప్పటికీ కూడా ఆర్థిక వ్యవస్థ పెక్కు రంగాలలో ఉత్పాదనా పెరుగుదల చాలా పెంపొందిందనేది స్పష్టం.

ఆ సమీక్షలో ఇంకా తుది ఉన్నది: "కొంత కాలంగా భారత ఆర్థిక వ్యవస్థ అధికమైన ఒత్తిడికి గురిఅవుతూ వచ్చింది. పెట్టుబడుల మొత్తం, రక్షణ వ్యయం అధికమైనప్పుడు తదనుగుణంగా ఆర్థిక వనరులను సమకూర్చుకోవడానికి యత్నించడం జరిగింది. అయితే పరమాన ప్రణాళిక తొలి సంవత్సరాల అభివృద్ధి గమనం మందకొడిగా సాగిన కారణంగా ధరల పెరుగుదలను అరికట్టడానికి ఆ యత్నాలు చాలలేదు.

ఎగుమతులు పెంపొందినా, విదేశీ సహాయం స్వయంగానే ఉపయోగించుకోవడం జరిగి విదేశీ మారకద్రవ్యక్షీణ పరిస్థితి అలాగే కొనసాగుతూ వచ్చింది.

భారత ఆర్థిక వ్యవస్థ పురోగతి స్థాయి 1963-64లోగమనార్హమైనంతగా పెరుగుతోంది

మిగతా 3 వ పేజీచూడండి

"పన్నులు చెల్లించటంలో ప్రజలు వెనుకాడరాదు"

చెన్నారెడ్డి ఉద్బోధ: వ్యవసాయ శాఖ తమ ధర్మం సరిగా నిర్వర్తించటం లేదని విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : ఆధిక వస్తువులు చెల్లించటానికి ప్రజలు వెనుకాడరాదని ఆంధ్రరాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి అన్నారు.

"ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలవలన ప్రజలు పెరిగిన లాభం పొందుతున్నప్పుడు వస్తువులు చెల్లించటానికి వారు ఎందుకు వెనకాడాలి ?" అని ఆయన ప్రశ్నించారు.

హైదరాబాద్‌లోని కమర్షియల్ టాక్సుల యంత్రాంగ సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో పాలు జరిగే పంచాయతీ మేళాను శ్రీ చెన్నారెడ్డి నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. నాల్గవ ప్రణాళిక ప్రారంభం కాబోయే ఈ తరుణంలో పంచాయితీలు అభివృద్ధి గ్రామాలకోసం నిర్వహించే పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు.

పంచాయతీలకు సరిగా సహకరించవలసిందని ఆయన వ్యవసాయ శాఖను విమర్శించారు. కేవలం పిజ్జలను, ఎరువులను గ్రామాలలో పంపిణీచేయడమే వారి బాధ్యత కాదని ఆయన అన్నారు.

హిందీయేతర రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం

బెంగుళూరు, ఫిబ్రవరి 19: ఫిబ్రవరి 23 వ తేదీన ముఖ్య మంత్రుల సమావేశం జరగడానికి ముందుగా హిందీయేతర రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం జరుగుతుంది. హిందీయేతర రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ముఖ్యమంత్రుల సమావేశం ముందు ఉంచడానికి అంగీకారయోగ్యమైన ఒక సూత్రం రూపొందించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కేరళ ఎన్నికలలో పోటీ చేస్తున్న అతి వాద కమ్యూనిస్టులు

విడుదల చేయడానికి హోమీ నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: కేరళ ఎన్నికలలో పోటీ చేస్తున్న 39 మంది అతివాద కమ్యూనిస్టు అభ్యర్థులను పెరోల్ మీద విడుదల చేయవలసిందని రాజ్యసభలో శ్రీ భూపేశ్ గుప్త చేసిన విజ్ఞప్తిని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ నేడు తిరస్కరించారు.

"పీకింగ్ అనుకూల కమ్యూనిస్టుల" కార్య కలాపాల పై దేశీయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందా నిన్న చేసిన ప్రకటనను విశదంగా విమర్శిస్తూ, "ప్రస్తుతం నిర్బంధంలో వున్న 39 మంది అభ్యర్థులనైనా విడుదల చేయవలసిందని" శ్రీ గుప్తా కోరారు. ఇందుకు దేశీయాంగ మంత్రి అంగీకరిస్తారా? అని ఆయన అడిగారు.

శ్రీ హాథీ: ఆ విషయం పరిశీలించేందుకు నేను అంగీకరించను.

హిందీయేతర రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం

బెంగుళూరు, ఫిబ్రవరి 19: ఫిబ్రవరి 23 వ తేదీన ముఖ్య మంత్రుల సమావేశం జరగడానికి ముందుగా హిందీయేతర రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం జరుగుతుంది. హిందీయేతర రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ముఖ్యమంత్రుల సమావేశం ముందు ఉంచడానికి అంగీకారయోగ్యమైన ఒక సూత్రం రూపొందించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.



ఆనర్స్, డిగ్రీ చదువుల కాలపరిమితిలో మార్పు

ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు చాగ్లా వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :

ఆనర్స్ డిగ్రీ చదువు కాలపరిమితిని నాలుగు సంవత్సరాలుగాను, మామూలు డిగ్రీ చదువు కాలపరిమితి 3 సంవత్సరాలుగాను చేసే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో వెల్లడించారు

ప్రస్తుతం అమలులో వున్న ఒక సంవత్సరపు ప్రీ యూనివర్శిటీ విద్యను తీసివేసి ఇది వరకటి ఇంటర్మీడియేట్ తరగతిని తిరిగి ప్రవేశపెట్టాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ శ్రీరామ్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ చాగ్లాపై విషయం తెలియజేశారు.

ప్రభుత్వ ప్రతిపాదనను విశ్వవిద్యాలయ విరాళాల సంఘం పరిశీలిస్తుందని కూడ ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రీయూనివర్శిటీ కోర్సు తాత్కాలికమైనదని శ్రీ చాగ్లా అన్నారు. మూడు సంవత్సరాల కాలపరిమితిగల డిగ్రీ చదువును అనేక సంస్థలు గుర్తించినవి. దానిని 46 విశ్వవిద్యాలయాలు కూడ ఆమోదించినవి. కనుక తిరిగి పురాతన యింటర్మీడియేట్ పద్ధతికి పోవటం సాధ్యపడదని శ్రీ చాగ్లా ప్రకటించారు.

ఆ తరువాత శ్రీ రెడ్డి తమ తీర్మానం ఉపసంహరించుకొన్నారు.

విద్యా ప్రమాణం బాగా తగ్గిపోయిందనే విమర్శ గురించి శ్రీ చాగ్లా ప్రస్తావించి, ఈ దురదృష్టకర పరిస్థితి నివారణకు ప్రీ యూనివర్శిటీ కోర్సును రద్దు చేయటం మార్గం కాదని, హైయ్యర్ సెకండరీ విద్యను పటిష్టం చేయటం ద్వారానే విద్యా ప్రమాణం పెంచవచ్చునని శ్రీ చాగ్లా అన్నారు.

ప్రతి విద్యార్థి డిగ్రీ తెచ్చుకొనేందుకు 15 సంవత్సరములు విద్యాభ్యాసం చేయటమే ప్రభుత్వ ఆంతిమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ 15 సంవత్సరాలలో 12 సంవత్సరములు ప్రతి విద్యార్థి సెకండరీ విద్య చదవాలని ఆయన అన్నారు. ఈలక్ష్యాన్ని ఇప్పుడు సాధించడంకుదరలేదు కాబట్టి, ప్రస్తుతం ఇందులో వున్న మూడు సంవత్సరముల డిగ్రీ చదువు, 11 సంవత్సరముల హయ్యర్ సెకండరీ చదువు, తరువాత ఒక సంవత్సరం ప్రీ యూనివర్శిటీ కోర్సు తాత్కాలికంగా ఆమోదించటం జరిగిందని ఆయన అన్నారు.

ఉన్నత పాఠశాలలను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్చటాని కయ్యే ఖర్చులో సగం కేంద్ర ప్రభుత్వం భరించటానికి సిద్ధంగా వున్నట్లు కూడ ఆయన తెలియజేశారు.

హయ్యర్‌సెకండరీ విద్యలో ప్రతి విద్యార్థికి ఏదో ఒక విధమైన సాంకేతిక విద్య గరపటమే నాల్గవ ప్రణాళికలో విద్యా లక్ష్యమని శ్రీ చాగ్లా అన్నారు. అప్పుడు ప్రతి విద్యార్థి విభిన్న కళాశాలకు పోవలసిన పని వుండదని కూడ ఆయన అన్నారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ శ్రీరామ్‌రెడ్డి ప్రీ యూనివర్శిటీకోర్సు విద్యను అపరిమితంగా నాశనం చేసిందని అన్నారు.

ఉన్నత పాఠశాలను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్చటం వాటితో సరిగా అధ్యాపకులు లేకపోవటం చేత విద్యా ప్రమాణం పడిపోతున్నదని ఆయన విమర్శించారు.

గుంటూరులో ఆందోళన

హిందీ ఉద్యమ ఫలితంగా హైస్కూల్స్ మూసివేత

గుంటూరు, ఫిబ్రవరి 19 : గుంటూరులో హిందీ వ్యతిరేకోద్యమం ఫలితంగా పట్టణంలోని అన్ని ఉన్నత పాఠశాలలను మూసివేశారు.

మాజేటి గురవయ్య హైస్కూలు విద్యార్థులు నిన్న తరగతులనుండి బయటికి వచ్చి పూరేగింపుగా ఇతర పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను బయటికివచ్చి వేయవలసినదిగా కోరారు. ఈ రోజుకూడా గురవయ్య హైస్కూలు విద్యార్థులు ఇదే విధంగా చేయడంతో అన్ని హైస్కూల్సును స్వచ్ఛందంగానే నిర్వాహకులు మూసివేశారు.

హిందీని అధికారభాషగా రుద్దడానికి తమ తీవ్ర నిరసనను విద్యార్థులు తెలుపుతూ పూరేగింపు జరిపారు.

పాఠశాలవద్ద, పట్టణంలోని ప్రధాన ప్రాంతాలలోను పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు.

నిన్నటినుంచి కొన్ని పాఠశాలలో హిందీపరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష కు కూర్చున్నవారు పరీక్షలు రాయకుండా బయటికి వచ్చారు.

డబ్బు వెండి బంగారాలు స్వాధీనానికి అధికారాలు

గుప్త ధనం వెలికి తీయటానికి చర్య: ఆర్డినెన్సు స్థానే బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 ప్రకటింపబడని నగలు, బంగారం, ధనం, యితర విలువైన వస్తువులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనేందుకై రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సుకు బదులుగా పార్లమెంటు శాసనం చేసేందుకుగాను ఇవాళ లోక్‌సభలో ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి ఒక బిల్లు ప్రవేశపెట్టారు.

ప్రకటింపబడని విలువగల వస్తువులు వున్నాయని నమ్మిన ప్రదేశాలను సోదా చేయటానికీ, వస్తువులను స్వాధీనం చేసుకోవటానికి ఈ బిల్లు స్పష్టంగా అధికారం ఇస్తున్నది. సోదా చేయటానికి అధికారం పొందిన అధికారులు అవసరమైనప్పుడు పోలీసుల సాయాన్ని గాని, కేంద్ర అధికారుల సాయంగాని పొందటానికి ఈ బిల్లు వలన అధికారం అభిస్తుంది. అనుమానాస్పదం అయివుండి స్వాధీన పర్చుకొనబడిన వస్తువుల విషయంలో ఆ వస్తువుల యజమానులకు వాటితో ఎట్టి సంబంధం లేకుండా చేయగలిగే అధికారం కూడ ఈ అధికారులకు అభ్యమవుతుంది.

తన లెక్కల విషయంలో ఆలోచించి వివరణలు యిచ్చే ముందుగానే, ఏ వ్యక్తికి చెందిన యజమాన ఖర్చుల లెక్కల పుస్తకాలనుగాని, పత్రాలనుగాని పరీక్షించటానికి కూడ అధికారపు వస్తువు అధికారులకు అధికారం లభిస్తుంది.

స్వాధీనం చేసుకున్న వస్తువులను, యజమానియొక్క అదాయపు పన్ను లెక్కలు పూర్తిగా తేలేంతవరకు తమ అధీనంలోనే వుంచుకోవటానికీ, ప్రకటింపబడని వస్తువులను ఈ పన్నులు సరిపెట్టడానికి అధికారం లభిస్తుంది.

తన గుప్త అదాయాన్ని ఒక వ్యక్తి ప్రకటించేటట్లయితే అతనిపై విధించిన అపరాధపు పైకాన్ని తగ్గించటానికి అధికారం కూడా ఈ అధికారులకు వుంటుంది.

—:o:—

రాజ్యాంగ సవరణ తగదు

ప్రధానికి మహారాష్ట్ర ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : అధికారభాషకు సంబంధించిన రాజ్యాంగంలో గల నిబంధనలను సవరించేందుకు ఎట్టి ఆలోచన చేయవద్దని, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సంబాజీ రావ్ దేశముఖ్, శ్రీయుతులు ఎస్. ఎస్. మోరే, తులసీదాస్ జాదవ్, ఆర్. కె. ఖదిల్కర్, డి. డి. నుంచి నుంచి మహారాష్ట్రకు చెందిన పార్లమెంటు సభ్యులు నేడు ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకుని విజ్ఞప్తి చేశారు.

అయితే హిందీని అధికార భాషగా అమలు చేసేందుకు మరి కొంత వ్యవధి ఇవ్వాలని తాము ప్రధాన మంత్రికి చెప్పామని కూడా ప్రతినిధి వర్గ సభ్యు డొకరు తెల్పారు.

ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య అభిప్రాయ భేదాలను ఎక్కువ చేసే చర్య లేవీ తీసుకోకుండా జాగ్రత్త వహించడం అవసరమని కూడా మహారాష్ట్ర ఎం. పి. లు ప్రధాన మంత్రికి నొక్కి చెప్పారు.

భాషా సమస్యపై దక్షిణాదిన అల్లర్లు

బాధ్యతప్రభుత్వానిదేనని శ్రీ హెడా విమర్శ: లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :

భాషా సమస్యపై దక్షిణాదిన జరిగిన అల్లర్లకు పాక్షికంగా ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెచ్. సి. హెడా (ఆంధ్ర) నేడు లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

దక్షిణ భారతంలో అపోహలు, ద్వేషం ప్రతిపదికపై జరిగిన ప్రచారాన్ని నిరోధించడంలో ప్రభుత్వం విఫలమయిందని శ్రీ హెడా ఆరోపించారు.

ప్రధానమంత్రి రేడియో ప్రసంగం చాలముందు జరిగి ఉండవలసిందని అన్నారు.

ప్రభుత్వం గత 15 ఏండ్లలోను హిందీని అభివృద్ధి చేయడంలో విఫలమయినందువే హిందీ వ్యతిరేకత పెరగడానికి కారణమని శ్రీ హెడా చెప్పారు. దేశంలో ప్రతి లక్షరాయునికి మాతృభాషతోపాటు హిందీ భాష జ్ఞానం ఉండనట్లయితే హిందీ తన ప్రతిపత్తిని సాధించజాలదని శ్రీ హెడా స్పష్టం చేశారు.

ఆచార్యభావే సూచించిన విధంగా హిందీకి "లోక్ నాగరి" లిపి అనుసరించడానికి గల అవకాశాలు గురించి పరిశీలించాలని శ్రీ హెడా అన్నారు.

శ్రీ నెహ్రూ, ప్రధాని శాస్త్రి ఇచ్చిన హామీలను పునరుద్ఘాటిస్తూ పార్లమెంటు ఒక తీర్మానం చేయదగునని శ్రీ హెడా అన్నారు.

శ్రీ విజ్జీ (ఆంధ్ర) మాట్లాడుతూ హిందీ అధికారభాష కావడాన్ని నిరసిస్తూ ప్రజలు హింస, దౌర్జన్యకాండలకు దిగినందుకు విచారం వ్యక్తపరిచారు.

భాషా సమస్య శాంతియుతంగా పరిష్కరించాలని కోరినవారిని ఈ ఆందోళన నిరుత్సాహపరిచిందని శ్రీ విజ్జీ అన్నారు.

జనసంఘం వర్గం నాయకుడు శ్రీ యు. ఎం. త్రివేదీ ప్రసంగిస్తూ సంస్కృత భాషను పునరుద్ధరించాలని కోరారు.

ఆహార సమస్య

శ్రీ హెడా చర్చను ప్రారంభిస్తూ ఆహార సమస్య గురించి ప్రస్తావించారు. ప్రధాన మంత్రి రైతులకు చేసిన విజ్ఞప్తివల్ల అధిక పంటలు పండించడానికి దోహదం చేయగలదని అన్నారు. ధరలు అదుపు చేయడానికి ఎక్కువ నిల్వలు ఉంచాలని రాష్ట్రపతి చెప్పారని శ్రీ హెడా పేర్కొన్నారు. ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను నిరోధించినట్లు చెప్పడం పూర్తిగా యదార్థం కాదన్నారు.

ప్రణాళికాబద్ధమయిన అభివృద్ధి విషయంలో ప్రణాళికా సంఘం వారికి కీర్తి లభిస్తున్నప్పటికీ, ప్రణాళికాసంఘం వారిచ్చిన సూచనలను తాము పాటిస్తున్నామని శ్రీ హెడా అన్నారు.

మిశ్రమ ఆర్థిక విధానాన్ని భారత దేశం అనుసరించడం మంచిదేనన్నారు. ఆహార ధాన్యాల ధరలు అదుపు చేయడం విషయంలో స్వేచ్ఛా వ్యాపారానిదే పై చేయిగా ఉన్న పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం ఈ పరిస్థితిని తీవ్రంగా యోచించాలన్నారు. అధికోత్పత్తికి తగినట్లుగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. విదేశీ సహాయం పట్ల హర్షం వెలిబుచ్చారు. విదేశీ సాంకేతిక సహాయం తేలికగా లభించేటట్లు ఉండరాదని అన్నారు.

అలా చేయడం వల్ల పారిశ్రామికవేత్తలు, సాంకేతికనిపుణులు, సాంకేతికాభివృద్ధికి కృషి చేయడానికి వీలుపడుతుందన్నారు.

గుజరాత్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

అహ్మదాబాదు, ఫిబ్రవరి 19 : 16 మాసాలుగా పని చేస్తున్న బల్వంతరాయ్ మంత్రివర్గం మీద ప్రతి పక్షం ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానాన్ని గుజరాత్ శాసన సభ నేడు తిరస్కరించింది.

నిజంగా చెప్పనక్కర్లేదు!

ముద్రాసి యందు మహాబలిపురంలో సముద్ర తీర కోవెల

గ్వాలియర్ సూటింగ్

లేక మానవుడు ఇరువురూ ప్రాముఖ్యంగా కనిపింతురు

గ్వాలియర్ రేయాన్ ఫిబ్రిక్ సేల్స్ (ప్రమోషన్) కం. లి., బిర్లానగర్, గ్వాలియర్

ఘనత కోసం సూటింగ్ తయారు చేయువారు.

GWALIOR FABRICS

NIC GR-177

ముఖ్యమైన స్టోర్స్‌లన్నింటిలో లభించును.

కావలెను

మద్రాస్‌లో ప్రధానముగా తెలుగులో పని చేయుటకు తగిన అర్హతలు కలిగి, చక్కగా పని చేయగల టైపిస్టు కావలెను. ఇంగ్లీషులో మాట్లాడుటకు, టైపు చేయుటకు సామర్థ్యము తప్పక పొంది యుండవలెను. జీతము రు. 250తో ప్రారంభము. మద్రాస్‌కు ఇన్‌టర్వ్యూకై వచ్చుటకు తయారుగా నుండు అభ్యర్థులు పోస్టుబాక్సు నెం : 1614, మద్రాస్—1కి వ్రాయగోరడమైనది.

ఆల్ ఇండియా రేడియో

ప్రొగ్రామ్ మిషన్ ఎగ్జిక్యూటివ్‌ల ఎన్నిక

106 ప్రొగ్రామ్ మిషన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగములకు (ఇందులో బహుశః 31 ఉద్యోగములు రాబోవు 12 నెలలోనే మంజూరు కావచ్చును.) దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎన్నుకొనబడిన అభ్యర్థులు అహమదాబాద్, భోపాల్, బొంబాయి, బెంగుళూరు, కలకత్తా, కటక్, ఢిల్లీ, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జలంధర్, కోహిమా, లక్నో, మద్రాస్, పాట్నా, పోర్టుబ్లయిర్, శ్రీనగర్, తిరువేంద్రములలో 1965 సెప్టెంబరు నెలలో జరుగబడు వ్రాత పరీక్షకు కూర్చొనవలెను. (పై పరీక్షా కేంద్రములు డైరెక్టరు జనరల్, ఆల్ ఇండియా రేడియో, వారి ఇచ్ఛానుసారం మార్పు చేయబడవచ్చును.) పరీక్షా కాలము మూడు గంటలు. ఇందులో ఒకే పేపరు మూడు భాగములుగా ఉండును. అనగా (i) భారత సంస్కృతియందు పరిజ్ఞానము (ii) ప్రస్తుత విషయములలోనభాగల సామాన్యపరిజ్ఞానము (iii) ఇంగ్లీషునుండి మరొక భారతభాషలోకి తర్జుమా, ఈ ఉద్యోగములు తాత్కాలికములు కాని శాశ్వతము చేయబడవచ్చును. వీనిలో 31 ఉద్యోగములు షెడ్యూలు కులములకు, 16 ఉద్యోగములు షెడ్యూలు తెగలకు తగిన అభ్యర్థులు లభించువెడల కేటాయింపబడును. జీతమున్న కేటాయింపబడనివి గాని ఖాళీ ఉండును. జీతము : రు 210—10—250 15 320- ఇబి - 15—425 - ఇబి—15—470 మరియు మామూలు అలవెన్సులు: వయస్సు 1-1—1965తేదీనాటికి 18 మరియు 25 ఏండ్ల మధ్య ఉండవలెను. (షెడ్యూల్డు కులములు, తెగలకు, అగ్గింపబడిన కింద(వర్గములకు ఉద్యోగులకు, ప్రస్తుతపు పొందిన స్థితి యూనియన్ టెరిటరీలో చేరియున్న అడియాంపేటి లోగడ ఫ్రెంచి స్థావరములలో మరియు వారికి, అండమాన్, నికోబార్ దీవులలో మరియు వారికి, భారత పౌరులుగా ఉంటూ లోపలనుండి వచ్చిన పోర్చుగీస్ భూభాగములైన, గోవా, డామన్, డయ్యలలో నివసించువారికి మరియు పూర్వ గల అనులైన బంగారు పనివారులు, 1964 జనవరి 1—వ తేదీన అటు ఇటుగా ఇండియాకు వచ్చిన తూర్పు పాకిస్థాన్ శరణార్థి కాందిశీకులకు; సైన్యము నుండి అగ్గింపబడిన జైనికులకు, జనరల్ రిజర్వు ఆఫీసర్ పోర్సునుండి అగ్గింపబడిన ఇథియోపియా, టాంగనీకా, ఉగాండా, జాంజిబార్ తూర్పు ఆఫ్రికా దేశములనుండి యూరోపులోని రాజ్యాంగ మార్పుల వలన భారత జాతీయులుగా ఉంటూ, ఈ దేశములో (ప్రభుత్వోద్యోగములలో నుండు తప్పితే) ఇండియాకు తరలివచ్చిన, తూర్పు పాకిస్థాన్ వలసోద్యోగులలో సడలింపులు కావలయును. విద్యార్హతలు : ముఖ్యమైనవి. (i) గుర్తింపబడిన యూనివర్సిటీ డిగ్రీ (ii) ఇండియా సాంస్కృతిక ప్రవేశము, పరిజ్ఞానము, (iii) కనీసము ఒక భారత భాష సారస్వతము నందు లేక సంగీతము లేక డ్రమెటిక్స్‌నందు నైపుణ్యము. అదనముగా భావింపబడునవి : (i) హిందీలో తగినంత ప్రవేశము (ii) సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయుటయందుగాని ఫైన్ ఆర్ట్సు టయందుగాని కొంత అనుభవము ఇతర విధముల అధిక అర్హతలుగల అభ్యర్థులకు పై విద్యార్హతలు సడలింపబడును. దరఖాస్తు ఫారములు మరియు పూర్తి వివరములు దేశములోని అన్ని ఆల్ ఇండియా రేడియో స్టేషనులందలి స్టేషన్ డైరెక్టర్/అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టర్స్ నుండి పోస్టల్ మనియార్డర్లు ద్వారా 1/ ఫీరము ఒకటికి పంపి పొందవచ్చును. ఈ డబ్బును మరే విధముగా పంపినా అంగీకరింపబడదు. మనియార్డరు కూపనులద్వారా పై ఆఫీసర్లలో ఎవరికైన వ్రాసి పొందవచ్చును. మనియార్డరు కూపనులో విద్యార్థులు తమ పేర్లను పెద్ద అక్షరములతో వ్రాసి పంపవలెను. పై ఆఫీసర్లవద్ద లాభము చెల్లించి, నేరుగా దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

నిర్ణీత దరఖాస్తు ఫారములలో భర్తీ చేసి, రు. 5/ రెజిస్ట్రేషన్ ఫీజు జతపరచి (షెడ్యూల్డు కులములు తెగల అభ్యర్థులు రు. 1—25 పంపవలెను.) దరఖాస్తులను, తాము రిజిస్టరు చేసికొనియున్న ఎంప్లాయిమెంటుమెంటు ఎక్చేంజిలకు దాఖలుపర్చవలెను. రిజిస్టరు చేసికొని అభ్యర్థులు వెంటనే రిజిస్టరు చేసుకుని, 15—3—65 లోగా దరఖాస్తులను దాఖలు పర్చవలెను. తమకు అవసరమని తోచిన ఎడల, అభ్యర్థులు ఎంప్లాయిమెంటు ఎక్చేంజీలో దాఖలు చేసిన దరఖాస్తులకు నకలును డైరెక్టర్, స్టాఫ్ ట్రెయినింగు స్కూలు ((ప్రోగ్రామ్స్) డైరెక్టరేట్ జనరల్, ఆల్ ఇండియా రేడియో, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ—1 వారికి కూడా పంపవచ్చును. గవర్నమెంటు శాఖలలోనూ క్వాసీగవర్నమెంటులు లేక స్టాట్యూటరీ బాడీలలోను, పనిచేయుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను, నేరుగా డైరెక్టర్, స్టాఫ్ ట్రెయినింగు స్కూలు, ((ప్రోగ్రామ్స్) డైరెక్టర్ జనరల్, ఆల్ ఇండియా రేడియో పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ - 1 వారికి సక్రమ మార్గములో 15-3 65 తేది నాటికి చేరునట్లు పంపవలెను. (అభ్యర్థులు సర్కోబారు ద్వీపములలోని అభ్యర్థులు 1965 మార్చి 31వ తేదీ నాటికి పంపవలెను. DA 24/198 /64

వ్రాతపరీక్షకు డివార్టుమెంటు ఆంధ్రప్రదేశ్

కండక్టరు నోటీసు No. 10/64 65

1. ఈ దిగువ ఉపాధ్యాయుల ఎన్నికగాను సీలు చేసిన కవరు (శ్రీ నాగార్జునసాగర్ కాలువ పథకపు మూడవ కండక్టరు ఇంజనీరు వారిచే పరీక్షకానీ జయపురి నార్త్ వారి ఆపీషన్ రు 12 3 '65 సాయంత్రం 4 గంటలకు తీసుకొనబడును.

పని పేరు:

1 నాగార్జునసాగర్ కుడి కాలువ మైలు 13 20 నుండి 117.5వ వరకు తవ్వకపు పనిలో మైలు 108 01నుండి 117 4 వరకు మట్టపనులు మరియు రాతిపని తవ్వకపు పనులు మరియు డిపాజిట్ రు 14 440/ కాలపరిమితి 12 మాసములు

2 చేసిన పని బిలునుండి 7 1/ % రుసుము సెక్యూరిటీ డిపాజిటుగా బిలు లందు కొనబడును

3 వర్క్స్ పరీక్షకు కండక్టరు ఫారము రేటు సీల్డ్ టెండర్లతోపాటు రు 10- పై

4 టెండరు ఫారముల దరఖాస్తు తేది 2 3 '65 న లోపుగా సంపాదించుకొను

5 టెండర్ ఫారముల తేది 2-3 '65 తరువాత ఇవ్వబడును.

6 కాంట్రాక్టు ఫారము ఇవ్వబడదు,

7 టెండరు ఫారముల ఖరీదు పై అడ్రస్సు గల కౌంటర్లు ఆఫీసు - విజయవాడ నాగార్జునసాగర్ ఇండియా లేక హైదరాబాద్ స్టేట్ బ్యాంకీలో బాంచీలో చెల్లించి నగదు రూపాన్ని టెండరు ఫారముల దరఖాస్తుతో సంపాదించుకొనుట.

(సం డి సత్యనారాయణ,
సూపరింటెండింగు ఇంజనీరు
విజయవాడ నార్త్.

టెండరు నోటీసు

గూడూరు గవర్నమెంటు సెరామిక్ ఫ్యాక్టరీకి 1965—66 సం. నకు ఈ క్రింద తెలిపిన స్టోర్సు ముడిసరుకులు సమకూర్చుటకు సీలువేసిన టెండర్లు 20—3—65 తేదీ ఉదయము 11 గంటలలోగా కోరబడుచున్నవి. నెల్లూరుజిల్లా, గూడూరు గవర్నమెంటు సెరామిక్ ఫ్యాక్టరీ, సెరామిక్ ఎక్స్‌పర్ట్ వారినుండి 19—3—65 తేదీలోగా కావలసిన సరుకుల వివరములు, సప్లయి షరతులు, మరియు ఇతర వివరములు గల స్పెసిఫికేషన్లు కావలసినవారు అమ్మకపునన్నుతోపాటు చేరి రూ. 2—04 పై. మనియార్డరుద్వారా చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగ వాపసు ఇవ్వబడదు.

1 సప్లయి : (1) చైనాక్లే (2) బాల్‌క్లే (3) క్వార్టు (4) ఫెల్స్‌పార్ (5) ఎండుగడ్డి (6) ఫిల్టరుక్వాట్ (7) వర్జిన్‌ఆయిలు.

11 గూడూరు రైల్వేస్టేషనునుండి గవర్నమెంటు సెరామిక్ ఫ్యాక్టరీకి, ముడిసరుకులు, వాగన్లనుండి దించి ఫ్యాక్టరీకి రవాణాచేసి నెట్టు కట్టుటకు.

111 ఫ్యాక్టరీలో కాలిన బొగ్గునుండి సిండర్సు వేరుచేసి వాటిని కొనుగోలుచేయుటకు.

డైరెక్టరు,
వాణిజ్య పరిశ్రమల శాఖ
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

ఆపరేషన్ సర్కిల్, అనంతపూరు

టెండరు నోటీసు

ఈ క్రింది పరికరములు సిద్ధముగా నున్న స్టాకునుండి సప్లయిచేయుటకు వేర్వేరుగా సీలువేసిన టెండర్లు 6—3—65 తేది మధ్యాహ్నం 3 గంటలవరకు అందుకొనబడును. టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3—30 గం. లకు అప్పర్లో హాజరుకాగోరు టెండరుదారు లేక వారి అనుమతిపొందిన ప్రతినిధుల ఎదుట తెరువబడును.

1. సామగ్రి పేరు : ఎలెక్ట్రిక్ మోటారుతో నడుపబడు టర్బైటింగ్ పైపు కాంక్రీట్ తో నడుపబడు టర్బైటింగ్ పైపు కాంక్రీట్ మిక్సర్ (9/6) ఘ. అ. పార్టబుల్, 4 ఉక్కు చక్రాలమీద బిగింపబడి, 5 హెచ్. పి. ఎలెక్ట్రిక్ మోటారుతో ఉండవలెను.

కావలసిన సంఖ్య— 4.

2. ఎలెక్ట్రిక్‌సిటీతో నడుపబడు పర్ఫెక్ట్ డైబేటర్స్—200/220 వోల్ట్స్ మీద పనిచేయు కలిగి ఉండవలెను. 50 సైకిల్స్ సింగల్ ఫేస్ ఏ. సి. సప్లయి.

కావలసిన సంఖ్య— 25.

3. వెల్డింగు సెట్లు, 400/440 వోల్ట్స్‌మీద పనిచేయుగల పూర్తి యూనిట్స్ 3 ఫేజ్, 50 సైకిల్స్, ఏ. సి. సప్లయి—సైజ్ 4 నుండి 16 S W G. వరకు ఎలెక్ట్రోడ్స్‌తో ఉపయోగింప తగియుండవలెను.

కావలసిన సంఖ్య— 4.

అర్హతగల సంస్థలు మరియు పూర్తి వివరములు దేశములోని అన్ని ఆల్ ఇండియా రేడియో స్టేషనులందలి స్టేషన్ డైరెక్టర్/అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టర్స్ నుండి పోస్టల్ మనియార్డర్లు ద్వారా 1/ ఫీరము ఒకటికి పంపి పొందవచ్చును. ఈ డబ్బును మరే విధముగా పంపినా అంగీకరింపబడదు. మనియార్డరు కూపనులద్వారా పై ఆఫీసర్లలో ఎవరికైన వ్రాసి పొందవచ్చును. మనియార్డరు కూపనులో విద్యార్థులు తమ పేర్లను పెద్ద అక్షరములతో వ్రాసి పంపవలెను. పై ఆఫీసర్లవద్ద లాభము చెల్లించి, నేరుగా దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

నిర్ణీత దరఖాస్తు ఫారములలో భర్తీ చేసి, రు. 5/ రెజిస్ట్రేషన్ ఫీజు జతపరచి (షెడ్యూల్డు కులములు తెగల అభ్యర్థులు రు. 1—25 పంపవలెను.) దరఖాస్తులను, తాము రిజిస్టరు చేసికొనియున్న ఎంప్లాయిమెంటుమెంటు ఎక్చేంజిలకు దాఖలుపర్చవలెను. రిజిస్టరు చేసికొని అభ్యర్థులు వెంటనే రిజిస్టరు చేసుకుని, 15—3—65 లోగా దరఖాస్తులను దాఖలు పర్చవలెను. తమకు అవసరమని తోచిన ఎడల, అభ్యర్థులు ఎంప్లాయిమెంటు ఎక్చేంజీలో దాఖలు చేసిన దరఖాస్తులకు నకలును డైరెక్టర్, స్టాఫ్ ట్రెయినింగు స్కూలు ((ప్రోగ్రామ్స్) డైరెక్టరేట్ జనరల్, ఆల్ ఇండియా రేడియో, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ—1 వారికి కూడా పంపవచ్చును. గవర్నమెంటు శాఖలలోనూ క్వాసీగవర్నమెంటులు లేక స్టాట్యూటరీ బాడీలలోను, పనిచేయుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను, నేరుగా డైరెక్టర్, స్టాఫ్ ట్రెయినింగు స్కూలు, ((ప్రోగ్రామ్స్) డైరెక్టర్ జనరల్, ఆల్ ఇండియా రేడియో పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ - 1 వారికి సక్రమ మార్గములో 15-3 65 తేది నాటికి చేరునట్లు పంపవలెను. (అండమాన్ నికోబారు ద్వీపములలోని అభ్యర్థులు 1965 మార్చి 31వ తేదీ నాటికి పంపవలెను.

(పై) పరీక్షకు కేంద్రములు డైరెక్టరు జనరల్, ఆల్ ఇండియా రేడియో, వారి ఇచ్ఛానుసారం మార్పు చేయబడవచ్చును.) పరీక్షా కాలము మూడు గంటలు. ఇందులో ఒకే పేపరు మూడు భాగములుగా ఉండును. అనగా (i) భారత సంస్కృతియందు పరిజ్ఞానము (ii) ప్రస్తుత విషయములలోనభాగల సామాన్యపరిజ్ఞానము (iii) ఇంగ్లీషునుండి మరొక భారతభాషలోకి తర్జుమా, ఈ ఉద్యోగములు తాత్కాలికములు కాని శాశ్వతము చేయబడవచ్చును. వీనిలో 31 ఉద్యోగములు షెడ్యూలు కులములకు, 16 ఉద్యోగములు షెడ్యూలు తెగలకు తగిన అభ్యర్థులు లభించువెడల కేటాయింపబడును. జీతమున్న కేటాయింపబడనివి గాని ఖాళీ ఉండును. జీతము : రు 210—10—250 15 320- ఇబి - 15—425 - ఇబి—15—470 మరియు మామూలు అలవెన్సులు: వయస్సు 1-1—1965తేదీనాటికి 18 మరియు 25 ఏండ్ల మధ్య ఉండవలెను. (షెడ్యూల్డు కులములు, తెగలకు, అగ్గింపబడిన కింద(వర్గములకు ఉద్యోగులకు, ప్రస్తుతపు పొందిన స్థితి యూనియన్ టెరిటరీలో చేరియున్న అడియాంపేటి లోగడ ఫ్రెంచి స్థావరములలో మరియు వారికి, అండమాన్, నికోబార్ దీవులలో మరియు వారికి, భారత పౌరులుగా ఉంటూ లోపలనుండి వచ్చిన తూర్పు ఆఫ్రికా దేశములనుండి యూరోపులోని రాజ్యాంగ మార్పుల వలన భారత జాతీయులుగా ఉంటూ, ఈ దేశములో (ప్రభుత్వోద్యోగములలో నుండు తప్పితే) ఇండియాకు తరలివచ్చిన, తూర్పు పాకిస్థాన్ వలసోద్యోగులలో సడలింపులు కావలయును. విద్యార్హతలు : ముఖ్యమైనవి. (i) గుర్తింపబడిన యూనివర్సిటీ డిగ్రీ (ii) ఇండియా సాంస్కృతిక ప్రవేశము, పరిజ్ఞానము, (iii) కనీసము ఒక భారత భాష సారస్వతము నందు లేక సంగీతము లేక డ్రమెటిక్స్‌నందు నైపుణ్యము. అదనముగా భావింపబడునవి : (i) హిందీలో తగినంత ప్రవేశము (ii) సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయుటయందుగాని ఫైన్ ఆర్ట్సు టయందుగాని కొంత అనుభవము ఇతర విధముల అధిక అర్హతలుగల అభ్యర్థులకు పై విద్యార్హతలు సడలింపబడును. దరఖాస్తు ఫారములు మరియు పూర్తి వివరములు దేశములోని అన్ని ఆల్ ఇండియా రేడియో స్టేషనులందలి స్టేషన్ డైరెక్టర్/అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టర్స్ నుండి పోస్టల్ మనియార్డర్లు ద్వారా 1/ ఫీరము ఒకటికి పంపి పొందవచ్చును. ఈ డబ్బును మరే విధముగా పంపినా అంగీకరింపబడదు. మనియార్డరు కూపనులద్వారా పై ఆఫీసర్లలో ఎవరికైన వ్రాసి పొందవచ్చును. మనియార్డరు కూపనులో విద్యార్థులు తమ పేర్లను పెద్ద అక్షరములతో వ్రాసి పంపవలెను. పై ఆఫీసర్లవద్ద లాభము చెల్లించి, నేరుగా దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

నిర్ణీత దరఖాస్తు ఫారములలో భర్తీ చేసి, రు. 5/ రెజిస్ట్రేషన్ ఫీజు జతపరచి (షెడ్యూల్డు కులములు తెగల అభ్యర్థులు రు. 1—25 పంపవలెను.) దరఖాస్తులను, తాము రిజిస్టరు చేసికొనియున్న ఎంప్లాయిమెంటుమెంటు ఎక్చేంజిలకు దాఖలుపర్చవలెను. రిజిస్టరు చేసికొని అభ్యర్థులు వెంటనే రిజిస్టరు చేసుకుని, 15—3—65 లోగా దరఖాస్తులను దాఖలు పర్చవలెను. తమకు అవసరమని తోచిన ఎడల, అభ్యర్థులు ఎంప్లాయిమెంటు ఎక్చేంజీలో దాఖలు చేసిన దరఖాస్తులకు నకలును డైరెక్టర్, స్టాఫ్ ట్రెయినింగు స్కూలు ((ప్రోగ్రామ్స్) డైరెక్టరేట్ జనరల్, ఆల్ ఇండియా రేడియో, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ—1 వారికి కూడా పంపవచ్చును. గవర్నమెంటు శాఖలలోనూ క్వాసీగవర్నమెంటులు లేక స్టాట్యూటరీ బాడీలలోను, పనిచేయుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను, నేరుగా డైరెక్టర్, స్టాఫ్ ట్రెయినింగు స్కూలు, ((ప్రోగ్రామ్స్) డైరెక్టర్ జనరల్, ఆల్ ఇండియా రేడియో పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ - 1 వారికి సక్రమ మార్గములో 15-3 65 తేది నాటికి చేరునట్లు పంపవలెను. (అండమాన్ నికోబారు ద్వీపములలోని అభ్యర్థులు 1965 మార్చి 31వ తేదీ నాటికి పంపవలెను. DA 24/198 /64

* * ఆ కా శ వా ణి * *

ఆదివారం. ఫిబ్రవరి 21

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6—30 సుప్రభాతం 6—45 భక్తి జని 6—55 సూక్తిముక్తావళి 7—15 కీర్తనం 7—30 అమరవాణి 7—45 హాసన్ మహమూద్, 8—15 లలిత సంగీతం 8—30 మరాఠీ శ్రోతలకు 9—30 కన్నడ శ్రోతలకు 10—00 సర్వం మ. 12—30 చిత్రజగత్ 1—00 రంగవల్లి 1—40 హిందీ వార్తలు 2—00 ప్రాదేశిక సుగంధ సంగీత 2—10 ఉర్దూ వార్తలు 2—20 బాలవినోదం 3—00 తరుణభారతి: సా 6—00 స్థానిక ప్రకటనలు 6—15 ప్రసంగాంశం 6—20 బి వళి 7—15 బి వళి 7—30 నగరవాణి 8—10 విరామ సంగీతం 8—45 ప్రసంగం ఉర్దూ 9—15 ఉ. వా. 9—30 హాసన్ మహమూద్, 9—45 నవన్ 10—35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

(265.5 మీ)

విశాఖపట్నం

(322.6 మీ)

సా. 6—00 నుండి రా. 9—30 వరకు

ఉ. 6—30 ఎ వళె. 8—00 ఎ వళె 8—30 వయొలిన్: మ. 12—30 ఎ వళె 2—10 బి. ఎస్. రాజ అయ్యంగార్ 2—20 ఎ వళె సా. 6—00 ఎ వళె 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 వాద్యగోష్ఠి 8—45 మదురమైన అయ్యర్ 9—30 సంగీతామృతం 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6—30 శుభోదయం 6—45 భక్తిరంజని 6—55 సూక్తి ముక్తావళి 7—15 సంగీత శిక్షణ 7—30 అమరవాణి 7—45 సుబ్బు సంగీత్ 8—30 పాలవెల్లి మ. 12—30 క్లారినెట్ 1—00 రంగవల్లి 1—40 హి. వా. 3—00 తరుణభారతి. సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—15 ప్రసంగాంశం 6—20 గ్రామస్థుల కార్యక్రమము 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 ఫిల్మ్ సంగీతం 7—45 చావలి కృష్ణమూర్తి 9—25 వివరామ సంగీతం 9—45 లలిత సంగీతం 10—00 క్లారినెట్ 10—35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6—45 మంగళగానం 6—55 అరుల్‌వాక్కు 7—30 చిత్రగానం; మ. 12—30 కీర్తనమాల 1—00 హిందూస్థానీ సంగీతం 1—30 గానమంజరి 1—40 హి. వా. 1—50 గీతమంజరి 2—00 త. వా. 2—10 మెల్లిశై 3—00 బి వళె. సా. 5—30 ఎ. రామకృష్ణన్ 6—05 ప్రాంతీయ శెయిదిగీ 6—20 గ్రామస్థులకు 7—15 త. వా. 7—30 వీణ 8—55 విరామ సంగీతం 9—30 నాట కోత్సవం 10—30 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి

ఉ. 6—45 ఎ వళె 7—15 సంగీత మంజరి 8—15 ఎ వళె; మ. 10—45 ఆటవిడుపు 11—45 కళారంగం 12—00 హామలె 12—30 సూర్యకాంతి 1—00 వాద్య గోష్ఠి 1—40 గీతమంజరి 2—00 మధురగీతం 3—00 పడగోటి (తమిళం); సా. 5—30 పాశ్చాత్య సంగీతం 6—05 ఎ వళె 6—20 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6—35 ఎ రామకృష్ణ 7—15 క్లారినెట్ 7—30 చర్చ 8—30 వీణ, 9—30 పాశ్చాత్య సంగీతం 10—35 ప్రసార సమాప్తి.

టి. టి. దేవస్థానములు, తిరుపతి

కావలెను

టి. టి. దేవస్థానములు, తిరుపతిలో సివిల్ ఇంజనీరు ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారికి 27—2—1965 తేదీ గాని అంతకు ముందుగాని చేరవలెను. దరఖాస్తుదారులు తిరుతిలో గాని లేక తిరుమలలోగాని స్వయముగా ఇంటర్వ్యూకు తమ స్వంతఖర్చులతో హాజరగుటకు సిద్ధముగా నుండవలెను. మరియు ఉద్యోగంలో నియమింపబడిన యెడల వెంటనే చేరుటకు సిద్ధముగా నుండవలెను.

వయస్సు : 35 సంవత్సరములకు లోపుగా నుండవలెను.

జీతము స్కేలు : రు. 350—25—600—30—750.

కనీసార్హతలు : బి. ఇ. లో సివిల్ ఇంజనీరింగ్ డిగ్రీ మరియు అనుభవముగల అభ్యర్థులకు ప్రాధాన్య మివ్వబడును. గవర్నమెంటు లేక ఇతర ఇన్‌స్టిట్యూషన్లలో పని చేయువారు, వారి డిపార్టుమెంటు హెడ్ లేక ఇన్‌స్టిట్యూషన్ ద్వారా తమ దరఖాస్తులు దాఖలు చేయవలెను.

తిరుపతి, 14—2—65 బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ది కె. సి పి. లిమిటెడ్

38 మౌంట్‌రోడ్, మద్రాసు 6.

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడ మేమనగా కృష్ణాజిల్లా, కపిలేశ్వరపురం గ్రామమునకు చెందిన వెంకటకృష్ణయ్యగారి కుమారుడు లేట్ చల్లా సత్యనారాయణ పేరున జారీచేసిన ఇ-216578 నుండి ఇ—216622 వరకు సున్నపట్టైన నెంబర్లు కలిగిన 45ఈక్విటీ షేరులను జారీచేయబడిన బోనస్ అలాట్‌మెంటు లెటర్ నెం. 166/1-8—1959 దాపోయినట్లు నోటీసు వచ్చినందున ఈ నోటీసు ప్రకటించిన 15 దినములలోగా ఎట్టి ఆక్షేపణ చేరకున్న ఎడల, చనిపోయిన చల్లా సత్యనారాయణ కుమారుడు చల్లా కుటుంబ రామశాస్త్రి, అసిస్టెంట్ లెక్చరర్, ఆంధ్రా పాలిటెక్నిక్, కాకినాడ వారి పేరున, పై లెటర్‌కు బదులుగా ఈక్విటీ సరి ఫికేటు జారీ చేయబడునని, ఈ ప్రకటన ద్వారా నోటీసు యివ్వడమైనది.

ఫార్ ది కె. సి. పి. లిమిటెడ్.
ఫార్. వి. రామకృష్ణన్స్ ప్రైవేట్ లి.
వి. ఎల్. దత్,
డైరెక్టరు మేనేజింగ్ ఏజెంట్సు.
13—2—1965/మద్రాస్—6.

వివాహము

విజయవాడ, ఫిబ్రవరి 19 : శ్రీ పి. వి. సుబ్బారావుగారి కుమారుడు చి. వెంకటరావుకు (ఆంధ్రపత్రిక సబ్—ఎడిటర్) శ్రీ మన్నే కోటేశ్వరరావుగారి కుమార్తె చి. సౌ. స్వరాజ్యముకు ఈ నెల 17వ తేదీ రాత్రి కాటూరు గ్రామంలో వివాహం జరిగింది. బంధుమిత్రులు పెక్కుమంది వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

లండన్, ఫిబ్రవరి 18 : బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్, తాము ఈ సంవత్సరం ఉత్తరార్థంలో మలేసియా సందర్శించనున్నామని, నేడు కామన్స్‌సభలో ప్రకటించారు.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ క్రిట్‌హౌస్, 4వ అంతస్తు, దివీస్ వాచ్ రోడ్, బాంబే మ దాసు నాగపట్నం / స్టైమిట్.

t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

ఇప్పుడు పై నౌక తేదీ 6-3-65 న మద్రాసు నుండియు, తేదీ 7-3-65 న నాగపట్నం నుండియు బయలుదేరును.

ఇతర వివరములకు ఎజెంట్లతో సంప్రదించండి

ఏజెంట్లు :

కె. వి. పి. పేక్ మహమ్మద్ కాదర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
ఫోన్: 22761 తంతి "SHIPINDIA"

—o—

వండుకోళ్లు, నాగపట్నము.
ఫోన్: 72 తంతి : 'SHIPINDIA'

ఆర్లగడ్డ పంచాయతీ - వేలం నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడ మేమనగా కర్నూలుజిల్లా, ఆర్లగడ్డ గ్రామ పంచాయితీ యొక్క క్రింద తెలిపిన వేలములు 1965-66 సంవత్సరమునకు గాను ఆర్లగడ్డ గ్రామ పంచాయతీ ఆఫీసునందు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని వారి అనుమతిపొందినవారిచే గాని 26—2—65 తేదీ శుక్రవారము మధ్యాహ్నము 2 గంటల నుండి వేలము వేయబడును. పాటలో పాల్గొనదలచువారు నోటిఫికేషన్ షరతులకు లోబడి పాట పాడవచ్చును. ప్రతి పాట దారుడు సాల్వెన్సీ సర్టిఫికేట్ హాజరు పరచవలయును.

వివరములు	డిపాజిట్టు
1. ఆర్లగడ్డ సంతమార్కెట్టులో 1965—66 సం. నకు ఫీజు వసూలు చేసుకొను హక్కు	రు. 100—00
2. ఆర్లగడ్డ బండ్లమెట్టలో 1965—66 సం. నకు రుసుము వసూలు చేసుకొను హక్కు	50—00
3. ఆర్లగడ్డ బస్సుస్టాండులో 1965—66 సం. నకు రుసుము వసూలు చేసుకొను హక్కు	50—00
4. ఆర్లగడ్డ కమేలాలో 1965—66 సం. నకు ఫీజు వసూలు చేసుకొనుహక్కు	50—00
5. పంచాయతీ మార్కెట్టు యేరియాలో రూములు 3 సం. లకు గుత్తకు తీసుకొనుటకు రూము 1—కి ...	30—00
6. కంపోస్టు ఎరువు అమ్మకము ...	30—00
7, వళువులకు 1965 సం. నకు గ్రామము నల్లలు రెండరు చేయుటకు	100—00
8. సంత మార్కెట్టులో పేడ, చెత్త ప్రోగు చేసుకొను హక్కు ...	20—00

ఇతర వివరములు, ఆఫీసు పని చేయుకాలములో ఆఫీసుకు వచ్చి తెలుసుకొనవచ్చును.

ఆర్లగడ్డ, 12—2—6

(సం) జి. వెంకటరాము రెడ్డి,
కార్యనిర్వాహకాధికారి

విజయవాడ వార్తలు

రాష్ట్రీ ఫార్వర్డ్ బ్లాక్

ఆంధ్రప్రదేశ్ ఫార్వర్డ్ బ్లాకు సర్వసభ్య సమావేశం విజయవాడలో జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కిషన్‌సింగ్ భాషా సమస్యను గురించి ప్రసంగిస్తూ హిందీని అధికార భాషగా దక్షిణాదివారు ప్రవేశపెట్టేముందు ప్రధాని రాష్ట్రాలవారు ముఖ్య మంత్రులు సభజరిపి, సంప్రదింపులు కొనసాగించి ఉంటే ఇప్పటి గొడవ జరిగేది కాదన్నారు. ఇంగ్లీషు క్రమేపీ తొలగించడం ప్రజాస్వామ్యానికి అనుగుణా ఉండగలదని వివరించారు.

చర్మకార సంఘం

ఆంధ్రప్రదేశ్ చర్మకార సంఘంవారు శ్రీ జి. సుదర్శనరావు అధ్యక్షతను సమావేశమై విజయవాడ,ఏలూరు ఎల్బీ లో ప్రభుత్వమే చర్మాల ఫ్యాక్టరీని నడపాలని కోరుతూ తీర్మానించారు. రాష్ట్ర చర్మకార సంఘ నిర్మాణాన్ని కోరారు. సంఘ నిబంధనావళి సవరణకుగాను శ్రీ మోదుకూరి జాన్సన్ (వెయిర్మన్) శ్రీ టి.జె. రత్నంగార్లతో ఒక ఉప సంఘాన్ని నియమించారు.

సభలు-సమావేశాలు

ఈ నెల 20వ తేదీన రాజమండ్రి శ్రద్ధానందఘాట్‌లో అపార కట్టల నిరోధక చట్టానికి నిరసనగా రాజమండ్రి పాలు— పెరుగు వర్తకుల సంఘం వారు బహిరంగ సభ జరుపుతున్నారు.

* * *

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారు ఈ 20వ తేదీన నూజివీడుకు సమీపంలోని రేమల్లెలో విద్యుచ్ఛక్తి సన్నలుకి ప్రారంభోత్సవం చేస్తారు. మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహిస్తార

పానుగంటి శత వార్షిక ఉత్సవ సంఘం ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 18—ఆంధ్ర ప్రదేశ్ కావనరుషిత్ ఉపన్యాసులు శ్రీమాచిరాజు అనంతర ఉపన్యాసులుగానూ, లక్ష్మీ పంగిళ నాటక అకాడమీ గౌరవ కార్యదర్శి శ్రీ పి. యస్. ఆర్. ఆప్పారావు సమావేశకర్త, కోశాధికారిగానూ, లక్ష్మీ ప్రభుత్వం పానుగంటి లక్ష్మీనరసింహారావు శత వార్షిక ఉత్సవం సంఘం ఏర్పాటు చేసింది.

ఈ సంఘంలో శ్రీయుతులు ఒయంతి శ్రీనివాసమూర్తి, రావూరి సత్యనారాయణ, పండితారాధ్యుల నాగేశ్వరరావు, యస్. వి. భద్రశాస్త్రి, బుద్ధిరాజు రాజభూషణరావు, యెర్రాప్రగ్గడ మాధవరావులు, సుంకర కనకరావు, టి. సత్యనారాయణ, డి. పద్మేశ్వరరావు, వానిలా గోపాలకృష్ణయ్య సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఈ సంఘం ప్రథమ సమావేశం ఫిబ్రవరి 16 వ తేదీన జరిగింది.

పానుగంటి వారు రచించిన గ్రంథాలన్నీ ఇతర భారతీయ భాషలలోనికి, ఇంగ్లీషులోనికి అనువదింపచేయాలని ఈ సంఘం తీర్మానించింది. దీనికై ద్రవ్య సహాయం కోసం కేంద్ర సంగీత నాటక అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీలకు అభ్యర్థనలు పంపాలని నిర్ణయించారు.

పానుగంటి వారు రచించిన నాటకాలను లక్ష్మీతర ప్రజలు చూసి ఆనందించేందుకు వాటిని వివిధ రూపాలలో ప్రదర్శించాలని వారు నిశ్చయించారు.

పానుగంటి శతజయంత్యుత్సవ ప్రాంతీయ సంఘాలకు తగిన ధన సహాయం చేయవలసిం[illegible] సభ్యులను మునిసిపల్ కౌన్సిళ్లను [illegible]గా రాష్ట్ర ప్రభుత్వాన్ని [illegible]

శ్రీయుతులు సర్ సి. ఆనందు, పి. ఎస్. ఆర్. [illegible], ఎం. వీరభద్రశాస్త్రి, బి. రాజ [illegible], శ్రీ వి. వాగీశ్వరరావుల గారితో [illegible] సంఘం ఏర్పాటయింది.

—సం—

వియత్నాం సమస్యపై జెనీవా సమావేశంవంటి సభ ఏర్పాటు

భారత్ కృషి చేస్తున్నట్లు ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

వియత్నాం సమస్యా పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు జెనీవా సమావేశంవంటి సమావేశాన్ని దీని దానిని ఏర్పాటుచేయడానికి భారత ప్రభుత్వం వివిధ దేశాలతోను ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతోందని లోక్ సభలో నేడు ప్రధాని శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి ప్రకటించారు.

నేను లోకసభలో ఒక పాలసీ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సర్వులో ప్రధానమంత్రి జోక్యం చేసుకొని, జెనీవా సమావేశంవంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కృషి జరుగుతున్నదని తెలిపారు. దక్షిణ, ఉత్తర వియత్నాం రెండూ ఎవరికివారు స్వతంత్ర దేశాలు, సార్వభౌమాధికారంగల రాజ్యాలుగాను ఉండాలని తాము ఇటీవలే చేసిన ప్రకటనను ప్రధాని పునరుద్ఘాటించారు. ఇలా జరిగే పక్షంలో, ఆ ప్రాంతంలో ఉండడానికిగాని, అక్కడ గల పలువురిని సంప్రదించడానికిగాని ఏ ఇతర దేశానికీ సాధ్యపడబడ్డారు.

అంతకుముందు శ్రీ ఎస్. పి. వి. పి. లక్ష్మీ ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఉత్తర వియత్నాం సూచించినట్లు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం బృందాలను ఆ ప్రాంతమంతటి ఉపసంహరిస్తే, అసలు సంఘ మనుగడకే దెబ్బ తగిలే ప్రమాదం ఉన్నదని భారతదేశం స్పష్టం చేసిందని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు. ఈ విషయమై సంఘంలోని ఇతర సభ్యదేశాలయిన పోలాండ్, కెనెడాలతోను, జెనీవా సమావేశ నమిష్టి అధ్యక్ష దేశాలయిన రష్యా, బ్రిటన్‌లతోను ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నదనికూడా ఆయన తెలిపారు.

వియత్నాంలతుండి ఇతర దేశాలన్నీ ఉపసంహరించబడాలని తాము చేసిన ప్రకటనకై ఎలాంటి వ్యాఖ్యానమూ తాము వినలేదని శ్రీ వి. సి. శుక్లాకు ప్రధాని శ్రీ శాస్త్రి జవాబు చెప్పారు.

దక్షిణ వియత్నాంనుండి తాము వైదొలగేది లేదని అమెరికా స్పష్టంగా ప్రకటన చేసిన కారణంగ జెనీవా సమావేశంవంటి సమావేశాన్ని ఏర్పాటుచేసే అవకాశాన్ని గురించి భారతప్రభుత్వం పరిశీలిస్తోందాని శ్రీ త్రిదిప్ కుమార్ చౌదరి అడిగారు.

వియత్నాం ప్రాంతంలోపాటు ప్రపంచం కూడా యుద్ధసంచిరక్షించబడాలంటే యుద్ధ సర్వకుటంటేవాటి విరమించాలని, సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి తీవ్రకృషి జరగాలని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. ఈ విషయంలో కొన్ని చిక్కులు ఉన్నా కృషిమాత్రం జరగకుండా ఉండరాదన్నారు.

ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలు

ప్రభుత్వ విధానం వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19 : 1963 నవంబరులో ఆంధ్రప్రదేశ్ ఖండసారి చక్కెర ఉత్పత్తిదారులు లైసెన్సు ఉత్పత్తి చేస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటన, ఖండసారి ఫ్యాక్టరీల స్థాపనలో ప్రభుత్వ వైఖరి పట్ల ఆసక్తులు కలుగ జేస్తున్నందువల్ల, ఆ విషయాన్ని స్పష్టీకరిస్తూ ప్రభుత్వం బుధ పత్రికా ప్రకటన జారీ చేసింది.

ఆ ఉత్పత్తి కింద, లైసెన్సు పొందితే తప్ప గాని ఖండసారి ఫ్యాక్టరీ నెలకొల్పడానికి వీలులేదు. ముఖ్యంగా సంప్రదాయ ఫ్యాక్టరీలకు చెరకు సరఫరా తెబ్బతీయకుండా ఉండడానికి, ఖండసారి ఫ్యాక్టరీలు విస్తరించకుండా పెరగకుండా చేయడమే ప్రభుత్వ ఉత్పత్తి లక్ష్యమని ఆ ప్రకటనలో వివరించారు.

ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలు స్థాపనకు పెట్టుకొన్న దరఖాస్తులు వాటి ప్రయోజన (నాలు బట్టి లైసెన్సులు ఇచ్చే అధికారి అవ్యవసాయ శాఖ డైరెక్టర్) పరిశీలిస్తారని ప్రకటన వివరించింది.

ఖండసారి చక్కెర ఫ్యాక్టరీల స్థాపనకు ఆర్థిక సహాయం కోసం రాష్ట్ర ఆర్థిక సహకార సంస్థ, లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ మొదలయిన వాటికి దరఖాస్తులు పెట్టుకొన్నట్లయితే అని పరిశీలించగలమని ఆ ప్రకటన వివరించింది.

రష్యన్ భాషలోకి తెలుగు గ్రంథాలు

విశాలాంధ్ర ప్రచురణాలయ కృషి : విజయవాడలో నూతన విక్రయశాల ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 19: "భారత దేశం వ్యవసాయ దేశం. పారిశ్రామికంగా కూడా అభివృద్ధి సాధిస్తే తప్ప దేశం పురోగమించదు. అందుకు శాస్త్ర విజ్ఞానం అవసరం. అందుకు గ్రంథాలయాలు, ప్రచురణాలయాలు, విక్రయశాలలు ఎంతైనా అవసరం. ఈ విక్రయశాలలో అన్ని అభిరుచులకు తగిన గ్రంథాలున్నాయి. ఇది కేవలం ప్రదర్శన కోసం కాక ప్రచురణాలయ నిర్వాహకులు భావాలను, హృదయాన్ని ప్రకటిస్తున్నదని భావిస్తున్నాను" అని ఈ సాయంకాలం ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రకటించారు.

విశాలాంధ్ర ప్రచురణాలయంవారు ఏర్పాటు చేసిన విక్రయ శాలను శ్రీ బ్రహ్మయ్య ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యనిర్వాహక సభ్యులు 'ఆంధ్రవిశారద' శ్రీ తాపీ ధర్మారావు అధ్యక్షత వహించారు. మద్రాసులోని రష్యన్ కాన్సులేట్ ఆఫీసులో సాంస్కృతిక శాఖ ఉద్యోగి శ్రీ జావింకోవ్, ఢిల్లీలో రష్యన్ వ్యాపార (గ్రంథ ప్రచురణ) శాఖ ఉద్యోగి శ్రీ ఉషాటెవ్ కూడ పాల్గొన్నారు. శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వాగత వచనములు పలుకుచు, ఈ ప్రచురణాలయం కేవలం లాభదృష్టితో కాక శాస్త్ర, విజ్ఞాన, విద్యా ప్రచారమే దృష్టితో ప్రారంభ మయిందని, రష్యా ప్రచురణసంస్థ 'మాస్కో'కు ఆంధ్ర ప్రదేశ్‌లో విక్రయ ఏజంటుగా వ్యవహరిస్తూ, ఆ సంస్థ ప్రచురించిన గ్రంథాలకు తెలుగు తర్జుమాలు చేయటమే కాక తెలుగు గ్రంథాలను రష్యన్ భాషలలోకి తర్జుమా చేయించే కృషిచేస్తున్నదని అన్నారు. శ్రీ తాపీ ధర్మారావు ప్రసంగిస్తూ, శేంగాలీ, హిందీ, మరాఠీ, సాహిత్యం తెలుగు భాషలోకి తర్జుమా అయి ఎన్ని తెలుగు గ్రంథాలు ఇతర దేశ భాషలలోకి తర్జుమా అయినాయి? అని ప్రశ్నించారు. అలాంటప్పుడు దేశ సమైక్యత ఎలాసాధ్యం? అని ప్రశ్నించారు. ఇటువంటి పరిస్థితులలో తెలుగు గ్రంథాలను రష్యన్ భాషలోకి తర్జుమా చేస్తున్న సంస్థయొక్క సంపూర్ణ సహకారం విశాలాంధ్ర ప్రచురణాలయం పొందినందుకున్నదని, ఇవివరలో బ్రిటిష్ ప్రభుత్వ క్రోధానలజ్వాలకు ఆహుతి అయిన 'ప్రజాశక్తి' ప్రచురణాలయమే ఇప్పుడు విశాలాంధ్ర సంస్థగా పునర్జీవనం పొందిందన్నారు. ఇది కేవలం సరస్వతీ నిలయం అన్నారు.

ఇటువంటి ప్రదర్శన శాలలు దేశంలో నలుమూలల వ్యాప్తం కావటం ఎంతో అవసరమని శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఉద్ఘాటించారు.

శ్రీ బి. మల్యాల విదేశీక సమర్పిస్తూ ఇప్పటికి ఈ ప్రచురణాలయం సుమారు 558 గ్రంథాలు ప్రచురించిం దన్నారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు వందన సమర్పణ చేశారు.

ఎవరెస్టు శిఖరారోహక బృందం 22 న పయనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : పద్మనిమిషుడు ది సభ్యులు గల 1965 భారత ఎవరెస్టు శిఖరారోహక బృందం ఫిబ్రవరి 22న ఇండో—నేపాల్ సరిహద్దున ఉన్న బయాగర్‌కు బయల్దేరుతుంది. బయల్దేరటానికి ముందు వారు ప్రధాన మంత్రిని, రక్షణ మంత్రిని సందర్శించి వారి ఆశీస్సులు పొందుతారు.

బృందం వాయుకులు, ఉపవాయుకులు బ్రిగేడియర్ జనరల్ కమాండర్ ఎమ్. ఎస్ కొహ్లి, మేజర్ ఎన్. కుమార్, రక్షణ మంత్రి శ్రీ చవన్, భారత పర్వతారోహక సంఘ నిర్మాత శ్రీ హెచ్. సి. సర్దీన్ బృందం యొక్క సామాగ్రిను, పరికరాలను తనికీ చేశారు.

బహుళ ప్రచారం పొందిందని, ఆ విధంగా ఎన్ని తెలుగు గ్రంథాలు ఇతర దేశ భాషలలోకి తర్జుమా అయినాయి? అని ప్రశ్నించారు. అలాంటప్పుడు దేశ సమైక్యత ఎలాసాధ్యం? అని ప్రశ్నించారు. ఇటువంటి పరిస్థితులలో తెలుగు గ్రంథాలను రష్యన్ భాషలోకి తర్జుమా చేస్తున్న సంస్థయొక్క సహకారం విశాలాంధ్ర ప్రచురణాలయం పొందినందుకున్నదని, ఇవివరలో బ్రిటిష్ ప్రభుత్వ క్రోధానలజ్వాలకు ఆహుతి అయిన 'ప్రజాశక్తి' ప్రచురణాలయమే ఇప్పుడు విశాలాంధ్ర సంస్థగా పునర్జీవనం పొందిందన్నారు. ఇది కేవలం సరస్వతీ నిలయం అన్నారు.

ఇటువంటి ప్రదర్శన శాలలు దేశంలో నలుమూలల వ్యాప్తం కావటం ఎంతో అవసరమని శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఉద్ఘాటించారు.

శ్రీ బి. మల్యాల విదేశీక సమర్పిస్తూ ఇప్పటికి ఈ ప్రచురణాలయం సుమారు 558 గ్రంథాలు ప్రచురించిం దన్నారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు వందన సమర్పణ చేశారు.

సమితి సమావేశం సెప్టెంబరుకువాయిదా

బకాయిల చెల్లింపు పరిష్కారానికి సంఘం ఏర్పాటు: అల్బేనియా అల్లరి

సమితి కార్యాలయం, ఫిబ్రవరి 19

సమితి సర్వసభ్య సమావేశం వచ్చే సెప్టెంబరు 1వ తేదీ వరకు వాయిదా పడింది. సమితికి బకాయిల చెల్లింపు విషయంలో వివాదాన్ని పరిష్కరించడానికి, సమితి శాంతిరక్షణ చర్యల సమస్యను సమీక్షించడానికి అధ్యక్షుడు శ్రీ సాకే ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. వీరు జూన్ 15 నాటికి నివేదిక అందజేస్తారు.

ఈ రాయబార సంఘ సభ్యుల పేర్లను త్వరలోనే ప్రకటిస్తారని భావించబడుతోంది. బకాయిల చెల్లింపు విధానం పరిష్కార మధ్య మార్గం కనుగొనబడితే, సెప్టెంబరు 1వ తేదీకి ముందు సమావేశం జరిగే విషయాన్ని సమితి మరల చర్చిస్తుందని శ్రీ సాకే తెలిపారు.

అయితే ఈ వాయిదాపై నేను అల్బేనియా ప్రతినిధి వత్తిడివల్ల, వోటింగ్‌ను తీసికోవలసి వచ్చింది.

ఈ వాయిదావల్ల బకాయి దేశాల వోటింగు విషయంలో తమ పరిస్థితి ఎలాంటి భంగం కలగదని అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవన్‌సన్, బ్రిటన్ ప్రతినిధి లార్డ్ కారడాన్‌తెలిపారు.

బకాయి దేశాల జాబితాలో రష్యా, ఫ్రాన్స్, కూడా ఉన్నాయి.

ఈ సమావేశంలో గందరగోళం జరిగింది. ఇంత అల్లరి ఇటీవలి సమావేశాలలో జరగ లేదు. అల్బేనియా ప్రతినిధి పదేపదే లేచి అధ్యక్షునిని రూలింగ్‌ను పవాల్ చేస్తూ, సభా వేదికనుంచి పెద్దగా కేకలు పెట్టాడు. అల్బేనియా ప్రతినిధినిచేసిన అల్లరికి చైనా ప్రచ్ఛన్నపాత్రం ఉన్నదని అంతా భావిస్తున్నారు.

అల్బేనియా ప్రతినిధి శ్రీ పాలింబుడో మాటలు సభఅంతా వినవడకుండా ఉండేందుకు అధ్యక్షుడు పాకే మైక్రోఫోన్‌ను తొలగించేశారు.

అమెరికా ప్రతినిధి మాట్లాడుతున్నప్పుడు కూడా శ్రీ బుడో అల్లరిచేశారు.

సభ చప్పట్లు, సభ్యు, పాయింట్స్ ఆఫ్ ఆర్డర్‌లతో నిండిపోయింది. తుదకు ఏ విధంగానయితేనేమి, వోటింగు జరిగింది. సమితి సెప్టెంబరు 1వ తేదీ వరకు వాయిదా పడింది.

బడ్జెట్ ప్రతిపాదనను సభముందు పెట్టగా శ్రీ బుడో వేదిక వద్దకు వెళ్లి, సమితి శాంతి రక్షణ ఖర్చులను బడ్జెట్‌లో చేర్చడం చట్టసమ్మతంకాదనీ, ప్రతిపాదనలపై వోటింగ్ జరగాలనీ కోరారు.

శ్రీ బుడో చెప్పిన విషయాలను రికార్డు చేయమన్నట్లు, అధ్యక్షుడు శ్రీ సాకే చెప్పారు. తమ మాటలను రికార్డు చేయడం తాను కోరలేదని, బడ్జెట్‌పై వోటింగ్ జరగాలనీ శ్రీ బుడో చెప్పారు. ప్రతిపాదనలను అల్బేనియా వ్యతిరేకిస్తున్నందున వోటింగు లేకుండా బడ్జెట్‌ను ఆమోదించడం కుదరదనీ ఆయన అన్నారు.

ప్రతిపాదనలపై వోటింగు తీసుకోరాదన్న నిర్ణయానికి సమితి సర్వసభ్య సమావేశం ఇంకా కట్టుబడే ఉన్నందున శ్రీ బుడో అభ్యంతరం నిష్ప్రయోజనం కాదని శ్రీ సాకే తీర్పు ఇచ్చారు.

వోటు జరిగిన అనంతరం ఫరిత్నా కూడా అల్బేనియా ప్రతినిధి తీవ్రంగా సమర్థించారు. తాముతమకర్తవ్యాన్నినిర్వహించామనీ, సమితి అధ్వాన్నం కాకుండా తగు చర్యలన్నీ తీసికొంటామనీ ఆయన అన్నారు.

బొకారోకు రష్యా అప్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : 'బొకారో ఉక్కు కర్మాగారానికి ప్రస్తుతం రష్యా ఇచ్చిన 100 కోట్ల 50 లక్షల రూపాయల అప్పు చాలునే భావిస్తున్నామనీ వో వేళ ముందుముందు చాలక ఇంకా అవసరమైతే రష్యా ప్రభుత్వం మరిం సహాయం చేస్తుందనీ" కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ సంజీవరెడ్డి లోకసభలో శ్రీమతి శారదా ముఖర్జీ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

బొకారో కర్మాగారం 1970కి పూర్తి కావల్సి ఉంది. దీనికి ఇంకా అప్పు అవసరమవుతుందేమో అని అడిగినదానికి తీరుకో గాని లేదా, ఇతర వ్యాపార మార్గాల ద్వారా సమకూర్చడానికి ఆర్థిక సాయం అందచేసే విధంగా గాని సంప్రదింపులు కొనసాగించగలమని మంత్రి చెప్పారు.

బొకారో కర్మాగార పథకం భారతీయులకు లాభకరంగా ఉంటుంది. అక్కడ ఎక్కువగా భారత నిపుణులు పని చేయగల దేశీయ మైన పరికరాలు వాడుట అవకాశముండటమే అందుకు కారణం అని మంత్రి అంతకు క్రితం మరో సభ్యుని ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

సాంద్ర వ్యవసాయానికి 25 కోట్ల అప్పు అవసరం

వ్యవసాయశాఖ రాష్ట్రాన్ని కోరినట్లు

సహకార శాఖామంత్రి తోట రామస్వామి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 19 :

అధికాహారోత్పత్తికి పరిచయపడిన సాంద్రతర వ్యవసాయ పథకాల అమలుకు ఏటా 25 కోట్ల రూపాయలు చొప్పున వరవతి అప్పు యివ్వాలని వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదనను పంపింది.

ప్రస్తుతానికి, 16 కోట్ల రూపాయలు వరవతి అప్పుగ ఇవ్వవల్సినదిగాను, ఇందుకు సంబంధించిన నిబంధనలను సడలించవల్సిందిగాను రిజర్వు బ్యాంకును రాష్ట్ర ప్రభుత్వం కోరిందని రాష్ట్ర సహకార శాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

కేంద్ర సమాజ వికాస శాఖా మంత్రి ఈ విషయమై తాము మాట్లాడినా మని, అందుకు వారు దీనిని గురించి ప్రాస్తామని సమాధాన మిచ్చారని మంత్రి అన్నారు.

ప్రస్తుతము రిజర్వు బ్యాంకు బకాయిలు ఉన్న సహకార సంఘాలకు అప్పులు ఇవ్వడానికి, అంగీకరించడం లేదనీ, కొత్తగా నిలవలున్న బ్యాంకులకు నిలవలున్నప్పుడు కారణముతోను వరవతి అప్పులు ఇవ్వడము లేదనీ అందువలన వీటికి సంబంధించిన ధనాలను నడలించ వల్సిన అవసరమున్నదనీ, శ్రీ రామస్వామి అన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం కైతులకు అరు లక్షల టన్నుల యెరువుల అవసరమున్నదనీ ఈ యేడాది సుంచైనా కనీసం ఆరు లక్షల టన్ను ఎరువుల సరఫరా చేయడం అవసరమనీ కూడా మంత్రి అన్నారు.

దక్షిణ వియత్నాంలో

సైనాధికారుల అరెస్టు

టోక్యో, ఫిబ్రవరి 19 :

దక్షిణవియత్నాం సైనికాధికారి జనరల్ గుయెన్‌ఖాన్‌ను, సైనికదళ కమాండర్ జనరల్ గుయెన్ కోకోను సైగాన్‌లో అరెస్టుచేశారు.

సైగాన్‌లో సాయుధ తిరుగుబాటును, లేవదీయటానికి ప్రయత్నించారన్న కారణంపై వీరిరువురినీ సైనికులు అరెస్టు చేసినట్లు జపాన్ జాతీయ ప్రసారసంస్థ ప్రకటించింది.

దక్షిణ వియత్నాను కమ్యూనిజం నుండి కాపాడేందుకు ఖాన్, కోకీలను అరెస్టుచేసినట్లు సైగాన్ రేడియో ప్రకటించింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 16—11 2-1965 వ తేదీన కొన్ని పత్రికలలో తిరుపతిలో జరిగిన ప్రమాదంలో ఒక విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడని ప్రచురించడం జరిగింది.

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు కానీ "మా కేశ రంజని" ఆయుర్వేదిక్ హెర్బల్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వానిని నల్లగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వస్తుంది. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపుపెంచుతుంది. లాభపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర 10/-

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

అమృతాంజన్
లిమిటెడ్ వారి
గ్రైప్ మిక్స్చర్

తయారీ:
అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు-4
FDS. AGM. 475 TE

పోలీస్ స్టేషన్‌కు నిప్పు : రైల్వే సిగ్నల్ సామాగ్రి ధ్వంసం

హిందూపురంలో జరిగిన అరాచక కృత్యాలు : మొత్తం నాలుగుచోట్ల పోలీస్ కాల్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి19: అనంతపురం జిల్లాలోని హిందూపురంలో హింది వ్యతిరేక ప్రదర్శకులపై నిన్న జరిగిన కాల్పులలో ముగ్గురు మరణించారు. 11 మంది గాయపడ్డారు. ప్రదర్శకులు రాళ్లు రువ్వడం వల్ల, కొట్టడంవల్ల ఒక తహసీల్దారు, ఒక అసిస్టెంట్ మేజిస్ట్రేట్, 12 మంది పోలీసులు గాయపడ్డారు.

మధ్యాహ్నం 1 నుంచి 5-30 గంటల మధ్య పోలీసులు నాలుగు చోట్ల కాల్పులు జరిపారు.

నిన్నటినుంచి పట్టణంలో 144 వ సెక్షన్ అమలులో పెట్టారు. ఇప్పుడు పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రదర్శకులు హిందీభాషలోని బోర్డులను, రైల్వే లైనుపై వేసే క్రాస్ స్లీపర్లను, ఫిష్ ప్లేట్లను పీకివేశారు. సిగ్నల్ పరికరాలను ధ్వంసం చేశారు. ఒక పోలీసు స్టేషనుకు నిప్పు ముట్టించారు. ఒక కమర్షియల్ చెక్ పోస్ట్‌ను తగులబెట్టారు. ఒక పోలీసునుండి తుపాకిని లాగుకొని పోయారు. ఒక సబ్ పోస్టాఫీస్‌ను ఎత్తుకొని దూరంగా తీసుకు పోయారు. ఇదంతా నాలుగు గంటల వ్యవధిలో జరిగిపోయింది.

ఒక పురపాలక ఉన్నత పాఠశాలకు బయట 1500 మంది విద్యార్థులు ప్రోగయి, హింది వ్యతిరేక నినాదాలు చేస్తూ, తరగతుల లోని విద్యార్థులపైకి రాళ్లు రువ్వడంతో అల్లరి ప్రారంభమైంది. అప్పుడు పాఠశాలను మూసివేశారు. విద్యార్థులంతా రైల్వే స్టేషన్‌కు, పోస్టాఫీసుకు వెళ్లి, హిందీబోర్డులను పీకివేశారు. వీధులలోని విద్యుదీపాలను పగులగొట్టారు.

తర్వాత వారు ఘుట్టిపలి హైస్కూలు సమీపంలోని రైల్వే లైనువద్దకు వెళ్లి స్లీపర్లను, ఫిష్ ప్లేట్లను తొలగించారు. పోలీసులు హెచ్చరికచేయగా వారిపై రాళ్లురువ్వారు. పోలీసులు కాల్పులు జరిపారు. ప్రదర్శకులు రాళ్లు తగిలి పడుగురు పోలీసులు గాయపడ్డారు.

అనంతరం ప్రదర్శకులు తాలూకా పోలీసు స్టేషనును నిప్పు ముట్టించారు. రికార్డులన్నీ తగులబడిపోయాయి. ఆయుధాలను, మందును మాత్రం బయటికి తీశారు. ఇక్కడ పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడు. మృతుని దేహాన్ని తీసుకుని మూకలు పారిపోయాయి.

అయితే వీరు కొంత దూరం వెళ్లి ఆగిపోయి, పోలీసులపై రాళ్లు రువ్వడం మొదలు పెట్టారు. పొచ్చరిక అనంతరం పోలీసులు రెండుసార్లు కాల్పులు జరిపారు. ఒక వృద్ధుని గుండెచెల్లు తగిలి పడిపోయాడు.

మూకలు మరక గుమిగూడి, ఎర్రైజు ఇన్‌స్పెక్టర్ ఆఫీసులోని రికార్డులను తగులబెట్టారు. కమర్షియల్ చెక్‌పోస్టును ఒక దానినికూడా తగులబెట్టారు. స్టేట్‌బ్యాంకు భవనానికికూడా నిప్పు ముట్టించారు. 144వ సెక్షన్‌ను విధిస్తూ, పెద్దమొత్తంలోనికి పోలీసులు పొచ్చరించారు. దాని ఫలితం లేక పోవడంతో పోలీసులు 9 సార్లు కాల్పులు జరిపారు. అందువల్ల ఇద్దరు చనిపోయారు. ఈ సంఘటన మూడు గంటల ప్రాంతంలో జరిగింది.

వస్తువుల సప్లయి వచ్చేయేడు మెరుగు

(1 వ పేజీ తరువాయి)

నది. 1964—65లో మొత్తం జాతీయ దారుణం సరిగ్గా తత్వరగా పెంపొందగల మార్గాలు వ్యక్తమౌతున్నాయి. ఆహారధాన్యాల సరఫరాల విదేశీ ఎగుమతుల ద్వారా మెరుగు పరడం జరిగింది. ద్రవ్య చలామణి వ్యాప్తి తగ్గుముఖం పట్టింది. ఆయినప్పటికీ ఈ సంవత్సరంలో అధికభాగం ధరలపెరుగుట కొనసాగింది. చట్టా వ్యాపార ధోరణులు దానికి తోడ్పడినవి.

మారక ద్రవ్య పరిస్థితి 1963—64లో కొంత మెరుగుపడినది. భారత విదేశమారక ద్రవ్య నిల్వలను రెండవ ప్రణాళికా కాలంలో అధికంగా వినియోగించుకొన్నందున, తిరిగి భర్తీ చేయడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి సభ్యం కోరవలసి వచ్చింది. 1963—64లో మారకద్రవ్య నిల్వలు స్వల్పంగా పెరిగి, అంతర్జాతీయ ద్రవ్యనిధి బాకీలను తీర్చడం సాధ్య పడినది. అయితే సర్దుబాటు సంవత్సరంలో మారక ద్రవ్య నిల్వలు సరింతగా క్షీణించడం కొనసాగింది. ఎగుమతులద్వారా మరక మారక నిల్వలను పెంపొందించుకొనే కాలంలోకూడా ఈ తగ్గుదల కొనసాగింది. ఇటీవలి ఒత్తిడి సుల్వారికమైనదే కావచ్చు, కాని అంతర్జాతీయ ద్రవ్య నిధికి, తదితరంగాను రావున్న నిలో చెల్లించవలసిన భారీమొత్తాల దృష్ట్యా మారక ద్రవ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. తక్షణమే పరిస్థితి మెరుగుపడుటకు దేశంలో చర్యలు గైకొనడం అవసరం.

ఈ ధోరణులను పురస్కరించి కొని ఆర్థిక, విధానాలను పటిష్ట కట్టుదిట్టంచేయడానికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. పారిశ్రామిక వ్యవసాయోత్పత్తుల పెంపుదలకూడా చర్యలు గైకొనడం, నిత్యావసర వస్తువుల పంపిణీ సౌర్యాట్లను మెరుగుపరచడం జరిగింది.

విదేశీ పెట్టుబడులప్రోత్సాహం పట్ల రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : రిజర్వు బ్యాంకు పడ్డీరేటు పెంపుదలపై లోకసభలో శ్రీ కృష్ణమాచారి ప్రకటించిన విషయాలనే రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ లలితాబాబు భగత్ వివరించారు.

విదేశమారక ద్రవ్య ఇబ్బందులు పెరుగుల్కానేందుకై పశ్చిమ జర్మనీ, బ్రిటన్ అమెరికా స్థైనేటు పెట్టుబడి దారులకు కల్పించ సంకల్పించిన రాయితీలను గురించి శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నించారు.

విదేశీ పెట్టుబడుల నడుపుకోయాలు కల్పించే విమిత్రం కొన్ని చట్టాలను మార్పు చేయ గలమని ప్రధాని శ్రీ శాస్త్రి ఇటీవల బ్రిటన్‌కు వెళ్లిన సందర్భంగా ప్రకటించిన విషయం ప్రస్తావిస్తూ, విదేశమారక ద్రవ్యం విషయంలో ప్రస్తుతపు ఇబ్బందుల నివారణ పేరిట "విదేశీయులు తమ పెట్టుబడుల ద్వారా దోపిడీ చేయడానికి" ప్రభుత్వం వీలు కల్పించగలదని శ్రీ గుప్త తమ ఆందోళనను వ్యక్తపరిచారు.

విదేశీ ద్రవ్య సంక్షోభం వల్ల పాలుగున ప్రణాళికా లక్ష్యాలకు ఆవరోధం ఏర్పడ గలదా లని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు.

ఈ చర్యలన్నీ తాత్కాలికమైనవనీ, దీర్ఘకాలిక ప్రణాళికా లక్ష్యాలతో వీటికి సమీయం లేదనీ శ్రీ భగత్ సమాధానం చెప్పారు.

ఆర్థిక మంత్రి ప్రకటనపై సభ చర్చించాలని శ్రీ దయాబాయ్ పటేల్ కోరారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి పొందిన రుణాలపై మనం రావున్న వారాలలో చెల్లించవలసిన మొత్తాల విషయం శ్రీ దివాన్ చమన్‌లాల్ ప్రశ్నించారు.

"మన వాగ్దానాలను తప్పక పాటిస్తాము" అని శ్రీ భగత్ అన్నారు.

ఎగుమతులపై 10 శాతం సుంకం

ప్రస్తుత ఆరు నెలల కాలంలో దిగుమతి కేటాయింపులు తగ్గించకం జరిగిందని సరిగ్గా వాటిని పరిమితం చేయడం అవసరమనీ, ఆహార ధాన్యాలు, రసాయనిక ఎరువులు, పుస్తకాలు, కుటుంబ నియంత్రణ పరికరాలు మినహ

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ మాఘ బహుళ పంచమి 1965 సం॥ ఫిబ్రవరి 20 శనివారం
శ॥ పంచమి : రా. 12 20. విత రా. 8-46; వర్జ్యం : రా. 2-35 నుండి 4-15 వరకు.
1965 సం॥ ఫిబ్రవరి 21 ఆదివారం
ఆ॥ షష్ఠి : రా. 12-41; తెల్లవారి రా. 9-39; వర్జ్యం: తె 3-34 నుండి 5-16 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ మాఘ బహుళ పంచమి శనివారం

రైల్వే బడ్జెట్

—:o:—

శ్రీ పాటిల్ ప్రతిపాదించిన రైల్వే బడ్జెట్‌లో కొన్ని రకాల సరుకుల రవాణా రేట్లు హెచ్చించడం, ఛార్జీలు పెంచి ప్రయాణీకులపై భారాన్ని మరికొంత ఎక్కువ చేయడం తప్ప కొత్త విషయం ఏమీ లేదు. రైల్వేల నిర్వహణ వ్యయం పెరగడం, సిబ్బంది జీతాలు భత్యాలు ఎక్కువ కావడంవల్ల రేట్లను ఈ విధంగా హెచ్చించవలసి వచ్చిందని శ్రీ పాటిల్ సమర్థించుకోవడంలో కొంత అర్థం లేకపోలేదు. వీటిని పెంచకపోతే రైల్వేలు నిర్వహణ వ్యయ భారానికి తట్టుకోవడం కష్టం కావచ్చు. ఏమైనప్పటికీ ప్రజల మీద 21 కోట్ల మేరకు కొత్త భారం విధించే ముందు వ్యయాన్ని పొదుపుచేసే మార్గమేదైనా ఉన్నదేమో ఆలోచించుకుంటే బాగుండేది.

ఇక్కడ రైల్వే బోర్డుగాని, రైల్వే మంత్రిగాని, ఒక విషయం గమనించినట్టు కనిపించదు. కొత్త బండ్లు ఎన్ని వేసినా రైళ్ళలో రద్దీ తగ్గడంలేదు. దూర ప్రయాణాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఆ బండ్లను వేస్తున్నారు. వాటిలో జనం క్కిక్కిరిసి ప్రయాణాలు చేయవలసి వస్తున్నది. జనం కూర్చోడానికి చోటు ఉండక నిలబడి వెళ్ళవలసి వస్తున్నది. శ్రీ పాటిల్ ప్రసంగంలో విషయాలను బట్టి నూటికి దాదాపు 70 వంతుల మంది 50 కిలోమీటర్లలోపు ప్రయాణం చేసేవారేనని స్పష్టమవుతున్నది. అందువేత ఏ యేర్పాట్లు చేసినా ఈ అధిక సంఖ్యాకుల సౌకర్యాల కోసం చేయవలసి ఉంటుంది. తక్కువ దూరం నడిచే రైళ్ళను ఎక్కువ చేస్తే ఈ రద్దీ కొంత తగ్గే అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా విజయవాడ-మద్రాసు, విజయవాడ-విశాఖ, విజయవాడ-హైదరాబాదుల మధ్య ఈ సౌకర్యం ఏర్పడేట్లు చూడాలి. అసలే కారణాలవల్ల ఈ ప్రాంతంలోనే రద్దీ ఎక్కువగా ఉంటోంది.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు శ్రీ పాటిల్ రైల్వే మంత్రి అయిన తరువాత కొంత ప్రయోజనం చేకూరించవలసి వచ్చింది. ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటు కాబోవడం ప్రధానంగా పేర్కొనతగింది. తద్వారా ఏప్రిల్ నుంచి పని ప్రారంభం అవుతుందని ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించినారు. అందుకు రైల్వేమంత్రి శ్రీ పాటిల్ ఈ బడ్జెట్‌లో 3 కోట్లు కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో 1 కోటి ఈ మండలం అవసరాలకు ఖర్చు చేస్తారు.

గోదావరిమీద రెండవ రైలు వంతెన నిర్మాణానికి, పూర్వులు, రాజమండ్రి మధ్య జంట మార్గం నిర్మాణానికి దాదాపు రు 7 కోట్ల ఖర్చు అవుతుందనా వేస్తున్నారు. ఇందుకు ఇప్పటి వరకూ 68 లక్షలు మాత్రమే ఖర్చు అయింది. అంటే ఈ విషయంలో ప్రాథమికి కార్యక్రమాలైనా సరిగా ప్రారంభం కాలేదని అనుకోవలసి వస్తోంది. 65-66 లో ఈ పనులకు 170 లక్షలు కేటాయించారు. పని ఈ విధంగా సాగితే పూర్తికావడానికి ఇంకా మూడు, నాలుగేళ్ళు పట్టవచ్చు. గోదావరిపై రైలు వంతెనతో కలిసిన రోడ్డు వంతెన కూడా ఎంతైనా అవసరం. ఈ రెండు పనులను జోడించి, నిర్వహిస్తే ఖర్చు చాలా కలిసివస్తుంది. కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పడంలో అర్థం లేదు. కేంద్ర పబ్లిక్ వర్క్స్‌శాఖ ఆంధ్ర ప్రభుత్వము, రైల్వేశాఖ కలిసి ఈ కార్యక్రమ నిర్వహణకు పూనికి వహించాలి.

రైలుదిళ్ళలో ఇనుప ఖనిజం లభిస్తుంది కాబట్టి, దాని ఎగుమతి కోసం దండకారణ్యం నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా రెండు కొత్త రైలు మార్గాల ఏర్పాటు మంజూరైనవి. ఇనుప ఖనిజం రవాణా ప్రధానంగాని ప్రయాణీకులసౌకర్యాలు అంతగా ప్రధానంకాదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా వ్యవసాయిక రాష్ట్రమే అయినప్పటికీ, వ్యవసాయ సంబంధమైన పరిశ్రమల ఏర్పాటుపైన కొన్ని కొత్త రైలు మార్గాలుఅవసరమౌతున్నాయి. ఇంతేగాక రాష్ట్రం సువిశాలమైన కారణం చేత ఆంధ్ర రాజధానికి చేరాలంటే ప్రజలు చాలా చుట్టు తిరిగి పోవలసి వస్తున్నది. అందువల్లనే నెల్లూరు, హైదరాబాదుల మధ్య కొత్త రైలు మార్గం కావాలని కోరడం జరిగింది. రైల్వేబోర్డు, రైల్వే శాఖ ఈ విషయాలను పరిశీలించడం చాలా అవసరం పరిశీలిస్తాయనే ఆశిస్తున్నాం.

—:o:—

మహారాష్ట్ర 1965-66 బడ్జెట్

కొత్తగా పన్ను లేవీ లేని నీతి

బొంబాయి, ఫిబ్రవరి 18 : మహారాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. కె. వాంఖేడే నిన్న ప్రవేశపెట్టిన 1965—66 సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలలో 0.35 కోట్ల మేరకు లోటు ఉన్నప్పటికీ ఈ సంవత్సరంలో కొత్త పన్నులేవీ ఉండవు.

1965—66వ సంవత్సరపు బడ్జెట్ అంచనాల ప్రకారం అదాయం 215.47 కోట్లుగానూ, వ్యయం 224.82 కోట్లుగానూ ఉంది.

సుమారుగా— దాదాపు, పూనా, కోల్హాపూర్ జంట్లోబడిలో నీటి— అక్కడ నీటి పన్నులు పెంచడానికి ప్రతిపాదించడమైనది. ప్రభుత్వం సర్వజనులకూడా ప్రభుత్వం సర్వజనులకూడా ఆర్థిక మంత్రి చెప్పారు.

రాబోయే సంవత్సరంలో 137.509 కోట్ల అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కోట్ల నిధులు వేయ అవసరం రెండవ సంవత్సరం చెప్పారు.

ప్రణాళిక పన్ను పన్నులు నుండి వచ్చే అదాయాలకు అనుగుణంగా ప్రణాళిక కార్యక్రమాలను సర్దుబాటుచేయడానికి ఆర్థిక సంవత్సరంలో సుమారు 17.50 కోట్ల మేరకు ఉన్న రాష్ట్ర భాగాన్ని కేంద్రం ఇచ్చే 51.90 కోట్ల మేరకు రాష్ట్రం ఉపయోగిస్తుందని ఆయన చెప్పారు.

వ్యవసాయం— పారిశ్రామికరంగంలో ఈ ప్రభుత్వం రాష్ట్రంలో 30 జూలాల నూలుమిల్లే మిల్లులను స్వాధీనపరచుకుంటున్నదని ఆయన చెప్పారు.

కేరళ రాజకీయ దృశ్యం

శ్రీ జి. సి. కొండయ్య (యం. ఎల్. ఏ)

కేరళలో నామినేషన్లు అయిపోయాయి. మార్చి మొదటివారంలో ఎన్నికల ఫలితాలు తెలుస్తాయి. ఎన్నికల్లో పాల్గొంటున్న పార్టీలు ప్రధానంగా రాజకీయ వాతావరణం అర్థం అయినంతవరకు బహుశా ఏ పార్టీ తగినంత బలం సంపాదించి ఏర్పరచలేదేమోనని, రాజకీయ దుమారం, ధనవ్యయం అయిన తరువాత లభించే ఫలితాలు కూడా తుదకు అధ్యక్ష పాలనకు దారితీస్తాయని పలువురు అభిజ్ఞులు గ్రహిస్తున్నారు. వివిధ పార్టీల పరస్పర విరుద్ధ అభిప్రాయ సంఘర్షణలతో, పరిపాలనతో విసుగెత్తి ఉన్న కేరళ ప్రజలకు ఇప్పుడు కావలసింది అధ్యక్ష పాలనేనని కూడా కొందరు చెబుతున్నారు. భారతదేశంలో కేరళ ఓ ప్రత్యేకమయిన సమస్యగా రాజకీయ పరిశీలకులు పూహిస్తున్నారు కూడా. అయితే అది నిజం కాకపోవచ్చు. మరో మూడు నాలుగు రాష్ట్రాలలో ఇట్టి పరిణామమే రానున్న ఎన్నికల్లో సంభవించవచ్చు. కనీసం కొన్ని రాష్ట్రాలలో ఇట్టి పరిణామానికి పునాదులు ఏర్పడే ఉన్నాయి. కాబట్టి కేరళ సమస్యను ఓ ప్రత్యేక సమస్యగా చూడవలసి వచ్చినా దేశం మొత్తం మీద దాని రాజకీయ పరిణామం దృష్ట్యా కూడా పరిశీలించవలసి ఉంటుంది.

భారతదేశం కోసం నేటివరకు అనుసరిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విధానాలు అని కల్పించిన ఫలితాలు ఒకవైపు, ఇవే గాకుండా మొత్తం దేశ స్వాతంత్ర్యానికి అది నిర్ణయించుకొన్న ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం కలుగుచున్న పరిస్థితులు ఈ నాడు మన దేశం ముందున్నాయి. ప్రజాస్వామ్యం కానివ్వండి మరో వ్యవస్థ కానివ్వండి ప్రజా అసంతృప్తి తల ఎత్తుతోంది. అసంతృప్తి పరిష్కరించను అనేక మార్గాలున్నాయి. అసంతృప్తి అంతిమ స్థాయికి చేరి ప్రభుత్వాన్ని మార్చుడ మొకటేనని ప్రజలు అభిప్రాయపడ్డప్పుడు వారి ఇష్టం వచ్చిన పార్టీని అధికారంలో ఉండడానికి హక్కులు అవకాశాలు ప్రజాస్వామ్యంలో ఉన్నాయి. ఈ హక్కులకు భారత రాజ్యాంగ చట్టము ఆమోదముద్రవేసింది. కాని నేడు దేశం ఎదురిస్తున్న సమస్య అది కాదని ఆలోచించ గల్గిన వారెవరయినా గుర్తిస్తారు. భారతదేశంపై చైనా దురాక్రమణ చేసింది. వేలాది చదరపు మైళ్ళను ఆక్రమించింది. తిరిగి దండయాత్రకు సరిహద్దుల్లో సర్వ సన్నద్ధ మవుతోంది. ఇది చాలదన్నట్లు సిక్కిం భూటాన్లలో ప్రభుత్వాన్ని అంతర్గతంగా పడగొట్టి చైనా అనుకూల ప్రభుత్వాలు ఆదేశాలలో నెలకొల్పను కుట్రలు తీవ్రంగా సాగుతున్నాయి. సిక్కిం, భూటానులలో చైనాకుట్రలు నెరవేరితే పశ్చిమ బెంగాల్ అస్సాం వరకూ ఈ ప్రమాదం సాగుతుందని పూహించడం కష్టమేమీ గాదు. పశ్చిమాన పాకిస్తాన్‌తో సంధి, తూర్పున నేపాల్‌తో నేస్తం ద్వారా నేరుగా భారతదేశ నడి గడ్డన దాని విధ్వంసచర్యలు సాగించే అంశాలు లభించాయి.

చైనా ఒక విశ్వవ్యాపిత సిద్ధాంతం, దానికి నాయకత్వం వహిస్తున్న విశ్వవ్యాపిత సిద్ధాంతమే కాకుండా అన్ని దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ఒకే ఒక ఆదర్శం కొరకు పని చేస్తున్నాయి. ప్రపంచ వ్యాపితంగా కమ్యూనిజం నెలకొల్పను అనుసరించవలసిన ఎత్తుగడలలో రష్యా చైనాలకు భేదాభిప్రాయాలు కలగడం, అవి రెండూ రెండు దేశాలలో కమ్యూనిస్టు శిబిరంలోనే నెలకొల్పడం జరిగింది. ఈ కారణం వల్ల భారత కమ్యూనిస్టు పార్టీ నెలకొల్పింది. 'మాకు రష్యా అక్కరలేదు. చైనా అక్కరలేదు. మాది స్వతంత్ర కమ్యూనిస్టు పార్టీ' అని ఈ క్రొత్త పార్టీ పత్రికలు నాయకుల అరుపు తరువాత నిత్యం ఘోష పెడ్తున్నాయి. కాని అదే పత్రికల్లో ప్రపంచ వ్యాపితంగా వివిధ దేశాలలో, వివిధ విషయాల్లో చైనా అనుసరిస్తున్న పద్ధతులకు ఈ పార్టీ జేబులు కొడుతుంది."

కాంగ్రెస్ నాయకుల్లో అనేకులు జయప్రకాశ్ అంతటి పెద్దవారు సయితం చైనాతో యుద్ధం అర్థంలేని విషయమని రాజీ పడమని చెప్పగా లేని నేరం అదే విషయాన్ని మేము చెప్పడం నేరం అవుతుందా అని పిరు సవాలు చేస్తున్నారు. అసలు విషయం అంత తేలికయిందని ఎవరు పూహించినా ప్రమాదమే అవుతుంది. భారత కమ్యూనిస్టులు చైనా దాడిని ఆత్మానిందా అని వెర్రి వేషం వేసుకొని సమాధానం చెప్పడానికి ప్రయత్నించడం సమస్య తీవ్రతను విమర్శించడమే అవుతుంది. దేశం మీద మరొక దేశం దాడి చేస్తున్నప్పుడు ఏ రాజకీయ పార్టీ ఆ దాడిని బహిరంగంగా ఆహ్వానించి బయటపడి ప్రజల కోపాగ్నికి ఆహుతికాదు. కమ్యూనిస్టు పార్టీకి ఈ మాత్రం విషయం తెలియనంత దుస్థితిలో ఏమీ లేదు. చైనా సామ్రాజ్య విస్తరణ విధానం విషయంలో భారతదేశంపై చైనా దురాక్రమణ ఎడల వారి వైఖరి దూనంతట అదే అర్థం అవుతుంది. ఉత్తర వియత్నామ్‌ను ప్రోత్సహించి చైనా అయుధాలు ధనంలో గొరిల్లా చర్యలతో దక్షిణ వియత్నాంపై దాడిని భారత కమ్యూనిస్టులు బలపరుస్తున్నారు. ఇండోనేషియాను రెచ్చగొట్టి మలేసియా పైకి చైనాను ఛూ గొల్పుతుంటే భారత కమ్యూనిస్టులు భళీ భళీ అని పలుకుతున్నారు. భారతదేశంపై చైనా దండయాత్ర ఇదే కోవకు చెందదా అని ప్రశ్నించుకుంటే, అర్థమయ్యేదేమిటి ? పై దేశాలలో సంకుచిత అధికార తృష్ణను తీర్చుకొనుట కొరకు కమ్యూనిస్టు ఘంటులు, కమ్యూనిస్టేతరులు కలిశారు. బహిరంగానే చైనాలో చేతులు కలిపి కొంత భూభాగాన్ని అక్రమించి అచ్చటి విముక్త ప్రభుత్వం నేరులో చైనాలో సాయుధ ఒడంబడికలు చేసికొని అంతర్యుద్ధాలను సడుపుతున్నారు.

ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టుల మద్దతు బహిరంగంగానే అభిస్తుంది. అందులో రహస్య మేమీలేదు. వియత్నాం నుండి మలేసియా వరకు కమ్యూనిస్టుల వశమయితే భారతదేశ స్థితి యేమవుతుంది ? పశ్చిమాన పాకిస్తాన్ నుండి తూర్పున మలేసియా వరకు భారతదేశం శత్రువలయంలో చిక్కుకుంటుంది. అప్పుడీక భారత స్వాతంత్ర్య రక్షణకు ఏ స్థితి పడుతుందో ఊహించడానికే భీతి కల్గుతుంది. ఇంకొన్నేళ్ళు నుండి ఆలోచిద్దాం. సిక్కిం, భూటాన్, సక్షిపాయ్యాయే అనుకోండి. అస్సాం బెంగాల్‌ను వేరుచేసి అదొక హిమాలయ రాజ్యాల విముక్త భారత భూభాగం క్రింద ప్రకటించి స్థానిక కమ్యూనిస్టుల ఆధిపత్యంలో ఉంచి చైనా సేనలు వెనుక ఉండి నాటకం ఆడించారనే గ్యారంటీ ఏమిటి? చైనా ప్రకటనలే ఈ భవిష్యత్తు స్వరూపమును తరచు ఎత్తి చూపిస్తున్నాయి. కమ్యూనిస్టులుగా ఉంటూ అందులోనూ చైనాను బలపరచే కమ్యూనిస్టులుగా ఉంటూ ఈ పరిణామాల్ని ప్రోత్సహించాలేగాని ప్రతిఘటించడానికి వీల్లేదు. ప్రక్క దేశ ప్రజల స్వాతంత్ర్యాన్ని హరించే శక్తులు మాతృ దేశ స్వాతంత్ర్యమును క్షమించలేవు. వియత్నాం నుండి ఇండోనేషియా వరకు చైనా దురాక్రమణకు వంతపాటపాడి అదే క్రమంలో భారత దేశంపై చైనా చేయి చేసుకొంటే నేరమని అనలేము. ఈ కారణం వల్లనే చైనా దాడి విషయంలో వారి పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తుంటారు. కమ్యూనిజం నరి అయినదని నమ్మినప్పుడు అది ఎంత త్వరగా వస్తే అంత మంచిదిగదా ! చైనా కుట్రలు, సాయుధ బలాలు పొరుగు దేశాల విముక్తి చేసి కమ్యూనిజాన్ని నెలకొల్పాలని భారత కమ్యూనిస్టులు హర్షిస్తూ అదే పని భారత దేశంలో చేస్తే గర్జించగలరా ? ఈ అభిప్రాయాన్ని దాచుకోవాలని ఇష్టపడని భారత దేశ కొత్త కమ్యూనిస్టులు చైనా ప్రేరిత అణుబాంబును "పీడిత ప్రజల విముక్తి బాంబు" అని వర్ణించుకున్నారనే విషయం మరువరాదు. (సశేషం)

హిందీ అనుకూల, ప్రతికూల వర్గాల తీవ్ర వాగ్వివాదం

వాయిదా తీర్మానంపై లోక్‌సభ చర్చ సరళి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: భాషానమస్యపై వైఖరాన్ని పునరుద్ఘాటించుకొని ప్రభుత్వాన్ని అభిశంసించాలని కోరుతూ లోక్‌సభలో ప్రవేశపెట్ట బడిన వాయిదా తీర్మానంపై చర్చ సంధర్భంగా హిందీ అభిమానులకు వ్యతిరేకులకు నిన్న తీవ్ర వాగ్వివాదాలు జరిగాయి

తాను ప్రభుత్వాన్ని అభిశంసించడంలో ఉద్దేశం, తమిళనాడులో విషాద పరిస్థితిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవడమేనని శ్రీ ముఖర్జీ పేర్కొన్నారు.

ఈ క్లిష్ట పరిస్థితి పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసే కృషికి సహకరించడానికి తాము సంసిద్ధంగా వున్నామని శ్రీ ముఖర్జీ వివరించారు.

కవ్వింపు ప్రకటనలు చేయడానికి హిందీ దురభిమానులు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేశారని ఆయన విమర్శించారు.

ప్రధాని రేడియో ప్రసంగం చాల ముందుగాను, సుస్పష్టంగా, జరిగి వుండవలసిందని శ్రీ ముఖర్జీ అన్నారు.

హిందీ అభివృద్ధి మాత్రమే ప్రభుత్వ దృష్టికి వస్తున్నదని ఇతర భాషలు నిర్లక్ష్యం చేయబడుతున్నాయని అన్నారు. హిందీ రుద్దే విషయంలో ప్రభుత్వ విధానం హిందీయేతర ప్రజలలో భయాందోళనలకల్గించిందనిఅన్నారు.

ప్రభుత్వం విధానంవల్ల ఇంగ్లీషుకు ఎల్లప్పుడు పరిరక్షణ వుండాలనే దురభిప్రాయానికి దారితీసిందని శ్రీ ముఖర్జీ విమర్శించారు.

రాష్ట్రాలలో ఇంగ్లీషు స్థానే ప్రాంతీయ భాషలు వుండాలని, తొందరపాటుగా కాకపోయినప్పటికీ హిందీ అఖిలభారత స్థాయిలో అనుసంధానభాష కావాలని శ్రీ ముఖర్జీ అభిప్రాయం వ్యక్తపరిచారు.

జనసంఘం నాయకుడు శ్రీ యు. ఎం. త్రివేదీ మాట్లాడుతూ, 1965 జనవరి తర్వాత హిందీ అధికార భాషగా వుంటుందన్న స్పష్టం చేస్తూ శ్రీ నెహ్రూ అవసరమయిన హామీలు ఇచ్చారని చెప్పారు.

శ్రీ లిఖరామ్ పాలిభాల్ (కాంగ్రెస్) మాట్లాడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కొన్ని శక్తులు కృషిచేయటం దురదృష్టకరమన్నారు.

శ్రీ కందప్పన్ మధ్యలో జోక్యంచేసుకొని మాకు ఎవరి పానుభూతి అవసరంలేదని మా హక్కుకు కొరుకొంటున్నామని అన్నారు. అప్పుడు కొంచెం వాగ్వివాదం జరిగింది.

డి. ఎం. కె. నాయకుడు శ్రీ కె. మనోహరన్, కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎం. తిరుమలరావు, అతుల్య ఘోష్, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

"అందరికీ అనువుగా అందుబాటులో ఉండేలా భాషను తయారు చేసే ప్రయత్నమే ప్రభుత్వం చెయ్యలేదని శ్రీ ఘూ ప్రభుత్వాన్ని విమర్శించారు.

హిందీ వ్యతిరేకులు అన్ని రకాల వేదంతులు, అసార్థపు పదాల్ని ప్రచారం చేశారని శ్రీ ఘూ ఆరోపించారు.

డి. యమ్. కె. వారి నుద్దేశించి "మీకు హిందీ నేర్చుకోవడం ఇష్టం లేక పోతే మానెయ్యండి, ఆ బాధ్యతను మరొకరు భరిస్తారు" అన్నారాయన.

ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేదీ మాట్లాడుతూ దక్షిణాదిన జరిగిన సంఘటనలకు తాను అక్కడి ప్రజలను నిందించబోము అన్నారు. "అది భావోద్వేగపు పొంగు; చల్లబడిన తర్వాత వారే గ్రహిస్తారు" అని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి నాయకులలో ఆత్మ విశ్వాసం లోపిస్తున్నదనీ, హిందీ ఈ విధంగా పెరుగుతూపోతే, భాషా వ్యామోహాకులు 'అంగ్రేజీ హటావో !' అనే నినాదాలు చెయ్యడమే కారణమన్నది విస్మరించ కూడదని శ్రీ ద్వివేదీ భావించారు.

"వాస్తవానికి ప్రభుత్వానికే అయిలు ఖర్చుంది ఏమిటో తెలియదని చెప్పాలి" విధానకర్తయిన శ్రీ కామరాజ్ ఈ అవిద్యాలు 1937 నుంచే ఉత్పన్నం కాలేదు ఉన్నాయన్నారు." అని శ్రీ ద్వివేదీ శ్రీ కామరాజ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు హిందీ ప్రజల సమ్మతికి లాగల ప్రయత్నాలేం చేశారో తనకు తెలుసుకోవాలనుందన్నారు.

"1958 అధ్యక్ష పరిధిదేవ్ హిందీని సర్వాంగీకారం చేయడానికి ఎదురయ్యే చర్చలు కొంత సాంస్కృతిక స్వేచ్ఛవని, కొంత విద్య విషయకమైనవని అని సూచించారు. మానసిక ప్రవృత్తిని తీర్చిదిద్దే వాతావరణం సృష్టించ బడాలి. అకా డమి అను ఆయా రాష్ట్రాలలో స్థాపించరం లాంటి కొన్ని సూచనలు సైతం ఆయన చేశారు.

"అంతే కాదు ఆయన హిందీ విద్వాంసులు, దక్షిణాది భాష నొకదానిని నేర్చుకోవా" లని అన్నారు. వీటి విషయమే మయింది ?"

ఈ 17 సం. ల స్వాతంత్ర్య కాలాన్ని ప్రభుత్వం వృధా చేసింది అన్నారు. దీని కంతటికీ ఆరోపించవల్సిన వారెవరయ్యా అంటే శ్రీ కామరాజ్, కాంగ్రెస్, ప్రభుత్వం వీళ్ళే దేశాన్ని నాశనం చేశారు" అని ద్వివేది అన్నారు.

శ్రీమతి యశోదారెడ్డి (కాంగ్రెస్)ఆంధ్ర హిందీ భాషీతరులకు నెహ్రూ ఇచ్చిన హామీలను చట్టబద్ధం కావించాలని కోరారు. "పండిట్‌జీ అంటే ప్రజలకి చాలా విశ్వాసముంది. నాకు ప్రస్తుత ప్రధాన మంత్రి అంటే అధిక తర విశ్వాసముంది ఆయనే మన ఏకైక ఆశ" అన్నారామె. ఆమె ప్రసంగానికి సభ్యులు అనేక పర్యాయాలు అంతరాయం కలిగించడంతో సభాపతి ఒక దశలో "కనీసం ఇన్ని సార్లు గొంతు చించుకుని అరుస్తున్న నా మీద జాలి పడండి." అన్నారు.

శ్రీ యశోదారెడ్డి ఇంగ్లీషు ఎంత కాలం ఉండాలి అనే విషయం దక్షిణాది ప్రజల నిర్ణయానికి వదిలివెయ్యాలి అన్నారు

టోర్‌కు చెందిన ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మధు దండవతే ఇటీవలి సంఘటనలకు కేవలం డి. ఎం. కె. యే బాధ్యులు కారు అన్నారు.

కాంగ్రెసు నాయకులే ఈ మధ్య ప్రేరేపక ప్రకటనలు, ఉపన్యాసాలు చేసి పరిస్థితులను దిగజార్చి వేశారు. ఇది హిందీ వాదుల, హిందీ వ్యతిరేకుల మధ్య తగాదా కాదు. కొంత మంది స్వలాభాపేక్షాపరులు ఇంగ్లీషు ఉండాలని కోరుతున్నారు. దక్షిణాది వారికి హిందీ అక్కరలేదు అంటే ప్రాంతీయ భాష అధికార భాషగా విద్యాబోధన భాషగా చేసుకోవచ్చును కదా అన్నారు వారు. "ఇంగ్లీషును ఇష్టం ఉన్న వారికే హిత్యభాషగా చేయవచ్చును. పార్లమెంటులో కూడా అన్ని భాషలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి." అని శ్రీ తిమాయే అన్నారు.

కేవలం పార్లమెంటులోని పార్టీల నాయకులలోనే గాక ఇతర రాజకీయ పక్ష పార్టీల నాయకులను భాషా వేత్తలతోను కూడా ఒక సమావేశం జరిపి ప్రధాన మంత్రి ఈ భాషా విషయం సమూలోచించాలి. అన్నారు శ్రీ తిమాయే.

దక్షిణాది రాజకీయ పక్షాలలో మరో దుష్ట శక్తులు కారణమని ఆందోళనను వించడం అన్యాయమని పశ్చిమ బెంగాల్ సభ్యుడు శ్రీ ఎన్. సి. చటర్జీ అన్నారు "దేశ క్షేమాన్ని కోరి ఇంగ్లీషు కొనసాగింపు జరగాలి" ఒక రాజ్యాంగ సూత్రాన్ని ప్రజా శ్రేయస్సు దృష్ట్యా మారిస్తే తప్పేమిటి ? పైగా 17 సార్లు రాజ్యాంగాన్ని సవరిస్తే రాని ధిక్కారము,నేరము, యిప్పుడు అవుతుం ? అని అడిగారాయన.

కృపలానీ వాదం

"ఇంగ్లీషుకు పోటీ అక్కర్లేదు. ఈ దేశంలో నుంచి ఇంగ్లీషు పోవాలంటే ఒక విప్లవం వచ్చితీరాలి. విదేశీ వస్త్రాలు లన్నీ పోతే గాని ఆఖరి విదేశీల అప్పులు సవే, ఈ భాష పోదు" అని శ్రీ జె. బి. కృపలానీ అన్నారు.

"రాజ్యాంగ సవరణ్ణ ప్రమాణ కరమన్నారు వారు. పైగా బీహార్, ఉత్తర ప్రదేశ్‌లో కూడా 70 శాతం ఇంగ్లీషులోనే వ పాలనా యంత్రాంగం ఉంది కనుక ఇంగ్లీషును తొలగించటం అంత సాధ్యం కాని పని." అన్నారు.

హిందీ ఉన్మాదుల వింత చర్య

మధ్యప్రదేశ్ అసెంబ్లీ నుంచి ఇద్దరు జనసంఘ సభ్యుల సస్పెన్షన్

భోపాల్, ఫిబ్రవరి 18 : నేడు మధ్యప్రదేశ్ విధానసభలో ప్రధాన ప్రతిపక్షమైన జనసంఘ సభ్యులు కొంత మంది ఇంగ్లీషులో తమకు పంచిపెట్టిన అధికార ప్రకటనల కాపీలను ముక్కలు ముక్కలుగా చించివేసి పైకి ఎగరవేశారు.

తరువాత ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా ప్రతిపాదించిన తీర్మానాన్ని పురస్కరించుకొని ఇద్దరు జనసంఘ సభ్యులు శ్రీ భుమన్‌సింగ్, శ్రీ డ్యాల్‌లను సభనుంచి ఈరోజుకు సస్పెండ్ చేశారు.

జనసంఘ సభ్యులుతప్ప మిగిలినవారంతా ఈ తీర్మానాన్ని బలపరిచారు.

అంతకుముందు జనసంఘ సభ్యులంతా "ఇంగ్లీషు తమపై రుద్దబడుతున్నదని" ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ నిరసనగా వాకౌట్ జరిపారు.

—:o:—

హిందూపురంలో ముగ్గురి మృతి

పోలీసు కాల్పుల ఫలితం

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : అనంతపురం జిల్లాలోని హిందూపురంలో హిందీ వ్యతిరేక ప్రదర్శకులపై పోలీసులు నిప్పు కాల్పులు జరిపిన ఫలితంగా ముగ్గురు మరణించినట్లు ఇక్కడి పోలీస్ కేంద్ర కార్యాలయానికి అందిన అధికార నివేదిక వల్ల తెలిసింది.

ఈ ప్రదర్శకులలో చాలా మంది విద్యార్థులనీ, వీరు పోలీస్ స్టేషనుకు, పురపాలక ఆరోగ్య శాఖ కార్యాలయానికి నిప్పు ముట్టించాలని ప్రయత్నించారనీ ఈ నివేదికలో పేర్కొన్నారు.

—:o:—

అధికార భాషపై ప్రజాభిప్రాయం

రామస్వామి నాయకర్ సూచన

మద్రాసు, ఫిబ్రవరి 18 : అధికార భాషా వివాదాన్ని అంత మొందించటానికి, హిందీ భాష విషయమై వివిధ రాష్ట్రాలలో ప్రజాభిప్రాయాల సేకరణ జరగాలని వృద్ధ ద్రవిడ కజగం నాయకుడు శ్రీ ఐ. వి. రామస్వామి నాయకర్, (ద్రవిడ కజగం పార్టీ వత్రిక "విడుదల"లో ప్రమరితమైన ఒక వ్యాసంలో సూచించారు.

రెండవ సమయంలో ఎలాంటి దుష్ప్రవర్తనకు తావివ్వకుండా, ఎలాంటి ఫీలుము తియ్యాలన్నారాయన.

రైల్వే రవాణా రేట్ల హెచ్చింపు హానికరం

వాణిజ్య వర్గాల విమర్శ: ధరలు మరింత పెరగగలవని హెచ్చరిక

మద్రాసు, ఫిబ్రవరి 19 : కేంద్ర రైల్వే బడ్జెట్‌పై వ్యాఖ్యానిస్తూ, రవాణా రేట్ల హెచ్చింపు వల్ల నిత్యావసరాలు, ఫ్యాక్టరీల నిర్మాణవ్యయం పెరిగి పోగలదని ఆంధ్రవాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ పి. బ్రహ్మయ్య నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పెట్రోలియం ఉత్పత్తుల రవాణా రేట్ల హెచ్చింపువల్ల వాటి ధరలు అధికం కాగలవని ఆయన అన్నారు.

బ్యాంకు రేటు హెచ్చింపు, అదనంగా 10 శాతం కస్టమ్స్ సుంకం విధింపు, వాటికి తోడు రవాణా రేట్ల హెచ్చింపు వల్ల పరిశ్రమలకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడ గలదనీ, ఎగుమతులు క్షీణించ గలవనీ శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

బొంబాయి వాణిజ్యవర్గాలకు నిరుత్సాహం

బొంబాయి : కొన్ని రకాల సరుకుల రవాణా,రేట్లు, ప్రయాణీకుల ఛార్జీల హెచ్చింపు నిరాశజనకమని భారతీయ వర్తకుల మండలి అధ్యక్షుడు శ్రీ ఛీరన్‌లాల్ మగన్‌లాల్ నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు. తత్ఫలితంగా ధరలు మరింత పెరుగలవని ఆయన అన్నారు.

ధరల పెరుగుదలకు దోహదకారి

ఉత్పత్తి ఖర్చు పెంచి, తత్ఫలితంగా ధరల పెరుగుదలకు దారితీసే చర్యలు కైకొనడంలో ప్రభుత్వం పోటీ పడుతున్నట్లు కనిపిస్తున్నదని అఖిలభారత పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ బాబూ భాయ్ చినాయ్ నిన్న ఇక్కడ విమర్శించారు.

ఆర్థిక వ్యవస్థ పురోగతిలోని మాంద్యాన్ని రైల

"పోలీసు కాల్పులపై విచారణ జరగాలి"

విజయవాడ విద్యార్థుల తీర్మానం

విజయవాడ, ఫిబ్రవరి 16 : హిందీ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా విజయవాడ పట్టణం ఈ రోజు ప్రశాంతంగానే ఉంది. ఎక్కడా విద్యార్థుల ఆందోళన కాని మరియే ఇతర ప్రచారం కాని కనిపించలేదు. అసలు సమ్మె చేయటమా లేదా అనే విషయం విద్యార్థులింకా నిర్ణయం చేసుకున్నట్లు కనిపించదు. కాని సమ్మె చేయరు అనిమాత్రం అనుకోటానికి వీలులేదు. ఏరోజు ఏమి జరిగినా జరగవచ్చు అనే తలంపుతో పోలీసులు సర్వసిద్ధంగా ఉన్నారు. పట్టణంలో కీలక స్థలాలన్ని కావలా కాస్తున్నారు. రైల్వేస్టేషన్, పోస్టు తపాలా కార్యాలయాలు, బ్యాంకులు తదితర ముఖ్య రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కూడ కావలా కాస్తున్నారు. ఈ పరిసరాలలో ఉన్న స్పెషల్ సాయుధ పోలీసులే కాక హైదరాబాద్ నుంచి 2 ప్లేటూన్ల పోలీసు దళం కూడా దిగారు. దాదాపు 200 మంది పోలీసులు ఇప్పుడు పట్టణంలో పలు చోట్ల కావలా కాసే డ్యూటీలో నిమగ్నులై ఉన్నారు.

ఈ ఉదయం జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ హనుమంతనాయుడు, అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ శరణ్యాన్ పట్టణం అంతా తిరిగి పరిస్థితిని పరిశీలించారు. పట్టణంలోని పాతకాలేజు ఈ రోజు సక్రమంగానే పని చేస్తున్నాయి. స్థానిక ప్రభుత్వ కళాశాలకు రెండు మూడు రోజులుగ సెలవు ఇవ్వటం మొదలుగాయింది. ఆటల పోటీలో ఆ కళాశాల విద్యార్థులు విజేతలై నందుకు సంతోషంగా కళాశాలకు సెలవు ప్రకటించారు.

నిన్నటి రోజు విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు పెద్ద వూరేగింపు జరిపి సమావేశాలై వివిధ రాష్ట్రాలలో ఆయా ప్రాంతీయ భాషలే అధికార భాషలుగా ఉండాలని హిందీని బలవంతంగా రుద్దరాదని, పోలీసుల అక్రమ కాల్పులను ఖండించుతూ, ఈ విషయంపై న్యాయ విచారణ జరపాలని తీర్మానించారు. పోలీసు కాల్పులకు గురి అయిన విద్యార్థుల పట్ల సానుభూతి ప్రకటిస్తూ, హిందీ వ్యతిరేక ఉద్యమంలో వివిధ ప్రాంతములలో అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయవలసిందిగా తీర్మానించారు.

పార్లమెంటు ఉభయ సభల సమిష్టి సమావేశానికి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఫిబ్రవరి 17 న రాజలాంఛనాలతో వస్తున్న దృశ్యం.

భారత్‌కు చైనా ముప్పునుంచి రక్షణ

స్వేచ్ఛాప్రపంచ క్షేమం దృష్ట్యా అవసరమని మక్‌నమారా వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 19: కమ్యూనిస్టు చైనా భారత దేశానికి ముప్పును తెస్తూనే వున్నదని అమెరికా రక్షణ మంత్రి శ్రీ మక్‌నమారా అన్నారు.

ఐతే ఈ సమయంలో భారత దేశం కూడా అణ్వాయుధాన్ని అభివృద్ధి చేయడానికి నిర్ణయించుకుంటే మాత్రం చాలా దురదృష్ట కరమైన వార్తగా భావించాలి అని శ్రీ మక్‌నమారా అన్నారు.

దిగువ సభకు చెందిన సాయుధ సైనిక వ్యవహారాల సంఘంలో మాట్లాడుతూ శ్రీ మక్ నమారా ఇలా అన్నారు : "పొరుగునే వక్కలో బల్లెంలాగా అణ్వాయుధాలను కలిగిన శత్రువు ఉండటం భారత దేశానికి చాలా ఆందోళన కలిగించే విషయమే"

"అయితే చైనాలో పరిణామ వశాన, అణ్వస్త్రాలను చెయ్యవలెనని, తీవ్రంగా వస్తున్న వాదాలకు భారతదేశం తలవగ్గి అణ్వాయుధాన్ని నిర్మించాలి అనుకుంటే మాత్రం దురదృష్ట కరమైన సంగతి."

1962 లో భారత చైనాల మధ్య జరిగిన సరిహద్దు యుద్ధాల లాంటివి తిరిగి జరగాలని అమెరికా వాంఛించడం లేదని ఆయన స్పష్ట చేశారు.

"భారత్‌ను ఏకాకి చేయాలి అనే ధ్యేయంతో పెకింగ్ రాజకీయ ప్రాబల్యాన్ని ఆ ఉపఖండంలో పెంపొందించుకునే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా పాకిస్తాన్‌కు అమెరికాకు మధ్య అడ్డుగోడలు వేయడానికి ప్రయత్నిస్తోంది" అని శ్రీ మక్‌నమారా చెప్పారు.

భారత్ పాక్‌ల సంబంధ బాంధవ్యాల గురించి ప్రస్తావించి అమెరికా భారత దేశానికి ఇస్తున్న సైనిక సహాయం పాకిస్తాన్‌ను కలత పరిచిందని చెప్పారు. "అటే స్వేచ్ఛా ప్రపంచంలోని అన్ని దేశాలు పాకిస్తాన్‌తో సహా, భారతదేశం చైనా ఉపద్రవాన్ని ఎదుర్కొనడం తమకు ముఖ్యమైన విషయమని భావించాలి."

1963 తర్వాత భారత రక్షణ స్తోమత పెంపొందిందనీ, భారత దేశానికి సహాయ పడటం అమెరికా తన లాభం కోసమే చేస్తుందని భావించాలని శ్రీ మక్‌నమారా చెప్పారు.

సహకార బ్యాంకులపై ప్రభుత్వ యాజమాన్యం

లోక్‌సభలో కాంగ్రెసు సభ్యుల వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : సహకార సంస్థల బ్యాంకింగ్ కార్యకలాపాలపై ప్రభుత్వానికి పర్యవేక్షణాధికారాన్ని దత్తంచేసే బిల్లు లోక్‌సభ ఆమోదం పొందకుండా కాంగ్రెస్ సభ్యులే నిన్న నిరోధించారు.

వ్యవసాయేతర సహకార సంస్థల యాజమాన్యంలో అపెక్స్, కేంద్ర, ప్రాథమిక సంస్థల బ్యాంకింగ్ కార్యకలాపాలపై ప్రభుత్వం, రిజర్వుబ్యాంకు రెండూ అధికారాన్ని కలిగి ఉండడంవల్ల "ద్వంద యాజమాన్యం" ఏర్పడుతుందని మహారాష్ట్ర ప్రాంత సభ్యుడు శ్రీ శివాజీదేశముఖ్ వాదించారు. చర్చను, పొడిగించాలనీ, క్వాలవారి చర్చ జరిపించాలనీ, ప్రజాభిప్రాయ సేకరణకు జారీచేయాలనీ చేసిన యత్నాలన్నీ విఫలంకాగా బిల్లు పరిశీలనను వాయిదా వేయాలని శ్రీ దేశముఖ్ ప్రతిపాదించి ఓటింగ్ జరగాలని కోరారు. ఓటింగ్‌లో ఆయన తీర్మానం వీగిపోయిందికాని అప్పటికే వ్యవధి ముగిసినందున బిల్లు ఆమోదం సిద్ధపడలేదు.

శ్రీ దేశముఖ్ విమర్శలకు ఆర్థిక శాఖాసహాయ మంత్రి శ్రీ భగత్ సమాధానం చెప్పారు.

బడ్జెట్ చర్చలో మంత్రుల గైరు హాజరు

లక్నో, ఫిబ్రవరి 19 : మంత్రులెవరూ హాజరు కానందున ఉత్తరప్రదేశ్ నూతన సాంవత్సరిక బడ్జెట్‌మీద నేడు జరుగవలసిన చర్చ వాయిందా పడింది.

సంయుక్త సోషలిస్టుపార్టీ గ్రూపు ఉపనాయకుడు శ్రీ ఉగ్రసేన్ "ఏ ఒక్క మంత్రీ హాజరుకాలేదు గనుక చర్చవాయిదా వెయ్యాలని" కోరారు.

సభాధ్యక్షత వహించిన శ్రీ నేకరామ్‌శర్మ మంత్రుల గైరు హాజరుకు తమ 'విచారాన్ని' వ్యక్తపరుస్తూ, మంత్రిగార్ని పిలవవలసిందిగా ఒక సభ్యుడ్ని కోరారు. సాంఘిక సంక్షేమశాఖా స్టేట్‌మంత్రి డాక్టర్ సీతారాం రాగా చర్చ కొనసాగింది.

యు.పి. శాసనసభలో విచిత్ర సంఘటన

అవిశ్వాస తీర్మానంపై చర్చను వాయిదా వేయాలని ప్రతిపక్షాల అభ్యర్థన

లక్నో, ఫిబ్రవరి 18 : ఉత్తర ప్రదేశ్ శాసన సభలో నేడు ఒక విచిత్ర సంఘటన జరిగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చను వాయిదా వేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరగా, వాయిదాను ప్రభుత్వ పక్షం వ్యతిరేకించింది.

జన సంఘ సభ్యుడు శ్రీ త్రంబేశ్వర్ ప్రసాద్ శ్రీమతి సుచేత కృపలానీ మంత్రివర్గంపై నేడు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. దీనిని సభాపతి ఓటింగుకు పెట్టగా ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు చెలరేగాయి.

సంయుక్త సోషలిస్టు, స్వతంత్ర, రిపబ్లికన్ పార్టీల వారు, ఇండిపెండెంట్ వర్గం కలిసి గతంలో ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై చర్చకు ఈ నెల 23 తేదీని సభాపతి నిర్ణయించారు. అందువల్ల జన సంఘ సభ్యుని నేటి తీర్మానం ప్రతిపక్షాలకి ఆశ్చర్యం కలగ చేసింది.

ఈ తీర్మానాన్ని ప్రశ్నల కాలం అయిపోయిన వెంటనే సభాపతి తీసికొన్న సమయంలో దానిని ఉపసంహరించుకోవాలని శ్రీ ప్రసాద్ ప్రయత్నించారు కాని విఫలులయ్యారు. తమ తీర్మానాన్ని 23 తేదీనాటి తీర్మానంతో కలిపి చర్చకు తీసికోవలసిందని కోరుతూ ఆ తీర్మానంలో ఒక లేఖ ఇవ్వాలని శ్రీ ప్రసాద్ వాదించారు.

ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు ఈ కొత్త తీర్మానాన్ని కూడా 23వ తేదీకి వాయిదా వేయాలని కోరారు. కాని ఇందుకు కాంగ్రెస్ సభ్యులు అంగీకరించలేదు. అవిశ్వాస తీర్మానంపై చర్చలు అధికార పక్షం కోరుతుండగా, దీనిపై వాయిదాను ప్రతి పక్షం వారు కోరడం ఆశ్చర్యంగా ఉన్నదని పార్లమెంటు వ్యవహారాల మంత్రి శ్రీ దాస్ అన్నారు.

ఈ సమయంలో శ్రీ ప్రసాద్ నిలబడి సభాపతిపై కొంత అమర్యాదకర వ్యాఖ్యానం చేయగా, సభ నుండి సభ్యుని సభాపతి బయటకు పంపివేశారు. అంత జనసంఘ, ఎస్. ఎస్. పి. సభ్యులు కూడా వెళ్లిపోయారు. ఓటుకు పెట్టగా తీర్మానం వీగిపోయింది.

—:o:—

హనుమాన్ జంక్షన్ వద్ద రహదారి ప్రమాదాలు

హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 19 : నిన్నటి ఉదయం జి. ఎం. టి. రోడ్డు మీద పిరవల్లి వద్ద ఒక చిన్నకారు—ప్రభుత్వ శకటం ఢీ కొన్నవి. చిన్న కారులో ఉన్న వారికి తీవ్రంగా గాయాలు తగిలాయి. స్థానిక వైద్య శాలలో చికిత్స జరిగింది.

ఈ [illegible] ఒక జీపు [illegible] ఢీకొనింది. [illegible]

రైతులకు వెంటనే ఎరువుల సప్లయి

లారీలు పడవలద్వారా రవాణా: క్రిమిసంహారక మందుల ఉత్పత్తికి ప్రోత్సాహం

(సొంత విలేకరి) ఏలూరు, ఫిబ్రవరి 19:

రసాయనిక ఎరువులను రోడ్డు రవాణాద్వారా సప్లయి చేయడానికి కాగిల ఖర్చుకు ఇదివరలో కొన్ని పరిమితులను భారత ప్రభుత్వం విధించింది. ప్రస్తుతం రైల్వే వ్యాగనుల కొరత దృష్ట్యా; ఇప్పుడే పరిమితులు తొలగించి, ఎంత ఖర్చునైనా భరించడానికి నిర్ణయించుకున్నది.

జిల్లా పరిషత్‌వంటి సంస్థలు కోరినప్పుడు క్రిమిసంహారక మందులు తయారు చేయడానికి అవసరమగు అవసరమైన మూలద్రవ్యాలు దిగుమతికి తగిన లైసెన్సులను ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వీనితో ఈ ప్రజాసంస్థలు క్రిమిసంహారక మందులు తయారుచేసే ఫ్యాక్టరీలు నెలకొల్పి స్థానిక అవసరాలను తీర్చడానికి ప్రయత్నించవచ్చు.

నీటిపారుదలకు విద్యుచ్ఛక్తిని వినియోగించడానికగల అవకాశాలు ఉన్నచోట, ఇందుకు కావలసిన మొత్తాన్ని కోరినంత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అప్పుగా ఇస్తుంది. ఈ మొత్తాన్ని 30 సంవత్సరాల వాయిదాల మీద చెల్లించవలసి ఉంటుంది. ఇందుకింద పెద్ద మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరి ఉన్నది.

ఈ విషయాలను కేంద్ర ఆహార వ్యవసాయ శాఖలో జాయింటు కార్యదర్శి శ్రీ ఎ. జె. నాయుడుగారు ఇక్కడ తెలియజేశారు. పశ్చిమ గోదావరిలో సాంద్ర వ్యవసాయ పథకం అమలుకు జరిగిన ఏర్పాట్లను ఆయన కింది విధంగా వివరించారు.

"ఈ జిల్లాకు ఈ నెలకు 8,800 టన్నుల రసాయనిక ఎరువులు ఇచ్చారు. ఇది లారీలు పడవల ద్వారా జిల్లాకు వెంటనే అందుతుంది. మార్చినాటికి పూర్తి కోటా చేరగలదని ఆశిస్తున్నాను. జిల్లాలో అమోనియం సల్ఫేటుకు గిరాకీగా ఉన్నందున వచ్చే సంవత్సరానికి 100 వేల టన్నులు అమోనియాం సల్ఫేటు ఇతోధికంగా యూరియా పొటాష్ కేటాయించారు.

"గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా వ్యవసాయ విధానంలో చాలా మార్పు వచ్చింది. రైతులు శక్తికొలదీ భూమిని, నీటిపారుదల వనరులను వినియోగించి రెండు, మూడు పంటలు పండిస్తున్నారు. అనేక చోట్ల బంజర్లు, అడవి భూములు సాగులోకి తీసుకువస్తున్నారు. గొట్టపుబావుల సంఖ్య పెరిగింది. ఎరువుల వాడకం పెరిగింది. విద్యుచ్ఛక్తిని వ్యవసాయానికి హెచ్చుగా వినియోగిస్తున్నారు. ఈవరి ణామాలు నిజంగా సంతోషించదగినవి".

శ్రీ నాయుడుగారు, హైదరాబాదులో సాంద్ర వ్యవసాయ పథకం ఆజమాయిషీఅధికారి శ్రీ పి. హనుమంతరావు, పశ్చిమగోదావరిలో పథక నిర్వహణాధికారి జి. రత్నంగార్లు ఈ నెల 16, 17 తేదీలలో జిల్లాలోపెదపాడు, భీమడోలు, నల్లజర్ల, గణపవరం, నమితులలోని గ్రామాలను కొన్నింటిని సందర్శించి, అచ్చట సమితుల అధ్యక్షులు సర్పంచులు, రైతులు ముప్పగురవారితో సాంద్ర వ్యవసాయ పథకం ఎలా అమలు జరుగుతున్నదీ చర్చించారు.

—:o:—

కృష్ణా - గోదావరి పరదల నివారణ

జూన్ నాటికి మిత్రా సంఘం నివేదిక సమర్పణ

రాజమండ్రి, ఫిబ్రవరి 18 : కృష్ణా—గోదావరి డెల్టాలలో తరచుగా వచ్చే పరదల నివారణ చర్యలు సూచించడానికి కేంద్రం నియమించిన నిపుణుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సి. మిత్రా నేడు ధవళేశ్వరంవద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ నివేదికను జూన్ నెలలో ప్రభుత్వానికి సమర్పించగలమని అన్నారు.

ఈ సంఘం నివేదిక మే నెల నాటికి అందజేయవలసి ఉంది. కాని ప్రభుత్వం ఆహ్వానించిన డచ్ పరదల నిపుణుడు ఇంకా రాలేదు. ఆయనకూడా వచ్చిన తర్వాత ఈ సంఘంవారు తిరిగి ఈ ప్రాంతాన్ని ఆయనతో కలిసి పర్యటించిన తర్వాతనే నివేదికను తయారుచేయదలుస్తున్నందున జూన్ వరకు ఆలస్యం జరగక తప్పలేదు.

ఈ సంఘంవారు ధవళేశ్వరం, కొల్లేరు సరస్సు, ఏలేరు, కాకినాడ, పోలవరం, అమలాపురం ప్రాంతాలను సందర్శించారు. పెక్కు సంఘాలు, సంస్థలు వారికి అనేక వివేదికలు సమర్పించారు. మురుగుకాల్వలను వెడల్పు చేయడం, పరదకట్టల ఎత్తు పెంచడం, వంతెనలు, ఆక్విడెక్టుల నిర్మాణాన్ని వీరందరూ కోరారు. కోనసీమ అభివృద్ధి సంఘంవారు గోదావరికి పోలవరంవద్దకాక ధవళేశ్వరంవద్ద బరాజీ నిర్మాణానికి గట్టి విజ్ఞప్తి చేశారు.

ఏలూరులో

ఈ సంఘ సభ్యులు అయిన శ్రీ యు. ఆనందరావు, కార్యదర్శి-సభ్యుడు శ్రీ కె.ఎస్. కుమ్రూ, గార్లు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. టి. మల్లారెడ్డిగార్లు 16వ తేదీ మధ్యాహ్నం ఏలూరు వచ్చారు.

లక్కవరం, రాజవరం మొదలైన గ్రామాలతాలూకు రైతులు వారిని కలుసుకుని, శ్రీ వందన పురుక్కయ్యగారినాయకత్వాన, ఎర్రకాలువపై అనుకుంటు లంక ప్రాజెక్టు [illegible]

మధురిన్ తీసుకొండి

దివ్యముగా చక్కెరకు బదులుగా వాడవచ్చును
మాత్ర రూపములో కేలరీలు లేకుండా తీపిదనము నిచ్చును.

ప్రతిదినపోరకి ప్రత్యేకముగా సిఫారసు చేయబడింది. ఏకారణమోకల్గినైనా "తక్కువ తిన్నట్లుండి" అనువారికి, ఆహారము తగ్గించుకొనువారికి మరియు లిమిటెడ్ వాడువారికి. ● తక్షణము పూర్తిగా తరిగిపోవును ● ఒక మాత్ర ఒక టి చెంచాడు చక్కెర సమానము ● ఖరీదు తక్కువ ● అత్యుత్తమమైన ఉత్పత్తి—యు. ఎస్. ఏ. మరియు యు. పి. స్టాండర్డ్‌లను అనుసరించి వుండును.

సారాభాయ్ కెమికల్స్

"పదేళ్లక్రితము నీవు నీ అర్ధాంగిని - నన్ను చేపట్టినదినము మరపురాని ఘట్టము"



జ్ఞాపకం చేసుకోటానికి అభిమాన పాత్రమైన కీలకమైన హెర్క్యులిస్‌కే కాదు దాని స్వంత దాయికి కూడా వివాహపు పదియవ వార్షికోత్సవము!

మీరు హెర్క్యులిస్‌ను కొంటే, అది మీ జీవితపు భాగస్వామి అగును సంవత్సరాలు గడుస్తూన్న కొద్దీ మీ జీవితములో పరిస్థితులు మారుతాయి.... ఉద్యోగంలో ప్రవృద్ధులు లభిస్తాయి. మీ పిల్లలు పెరిగి పెద్దవారౌతారు. పెండ్లిదినాలు వేడుకలోకి శాపురం పెడతారు. కాని మీ హెర్క్యులిస్ ఎప్పుడూ మీ దగ్గరే ఉంటుంది. ఎప్పుడూ మంచి పరిస్థితులలోనే ఉంటుంది.

టి. వి. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు – మద్రాసు 53

హెర్క్యులిస్

సైకిల్‌కంటె ఎక్కువైనది జీవితకాలపు నేస్తము.

మాన్స్‌ఫీల్డ్ కండ బలంగల ట్రైక్

అధిక బలిష్ఠం. అధిక భద్రత. అధికమైళ్ల నడక కోసం
మ్యాన్స్‌ఫీల్డ్ ట్రక్ టైర్లు (మల్టీ మైలర్ లేక 'హై-బార్') కొనండి

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఏ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మించబడినవి.
50 సంవత్సరముల టైర్ నిర్మాణ అనుభవం గల కంపెనీ

MRF

చిరునగవులు
సులువుగా ప్రకటమగును....

కర్ణి మమతతో దాంచిన బేబీ ఆయిల్ బిడ్డ సమీపం బిడ్డ ఎంత సుఖానందాలతో రాజిల్లుచున్నదో చూడండి. లానొలిన్‌తో గూడిన ఈ నూనె బిడ్డ లేత చర్మమునకు ఎంతో సౌమ్యమైనది.....దానిని మృదువుగాను నున్నిరంగాను వుంచుతుంది.

బాంబీనా
బేబీ ఆయిల్ లానొలిన్‌తో గూడినది.

పెరలిన్ - పేరిన్ ప్రైవేట్ లిమిటెడ్, పోస్టు బాక్స్ నం. 193, బొంబాయి-1.

వెళ్ళేది 3 మైళ్ళు, కాని వైరు 3 గజాలు...

కాని మీరు వుపయోగించే వెలుతురు మీలో కూడా లేదు. మా మాట నమ్మండి, టార్చ్‌లో ఎవ్రెడీ బ్యాటరీ వేసుకొని, జేబులో పెట్టుకొని వీసు తెళ్ళండి. ■ ఎవ్రెడీ బ్యాటరీ యొక్క వెలుతురు చాలా శక్తివంతో వుంటుంది మరియు చాలా దూరము వరకు వ్యాపిస్తుంది. ఈ వెలుతురుని మీరు సులభంగా ఎక్కడికైనా తీసుకెళ్ళగలరు. ఎప్పుడు కావాలంటే, ఎక్కడ కావాలంటే, అదన్నని నొక్కగానే వెలుతురు! మీరు కూడా ఎవ్రెడీ బ్యాటరీని ఉపయోగించండి.

25 వెవ్రెడీ బ్యాటరీస్ సంవత్సరము 1939 - 1964

చీకటిలో మీ చెలికాడు — ఎవ్రెడీ

అజీర్ణము వల్ల ఎందుకు బాధ పడతారు ?

హ్యూలెట్స్ మిక్స్చర్ వాడి త్వరగా నివారణను పొందండి

ఎతెలిసిలేని పని మరియు చింత జీర్ణశక్తిని తెలగ్గొట్టి ఆకలిని పోగొట్టి మందకొడితనాన్ని కలిగిస్తాయి. హ్యూలెట్స్ మిక్స్చర్ అతిత్వరగా విధ నివారణను కలిగించును. కడుపుతో ఇది రక్షణ పూతగా ఏర్పడుతుంది. దాన కలిగించే అక్షు రసమును సరిపరచి తిన్న ఆహారము జీర్ణించుటకు ఉపకరించును. హ్యూలెట్స్ మిక్స్చర్ చంటిపిల్లల జీర్ణశక్తి రోగములకు కూడా మంచిది. విరేచనములకు సర్లమరకు కలిపిన హ్యూలెట్స్ మిక్స్చర్‌ను వాడండి.

హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి ఉపకరించును

C. J. హ్యూలెట్ & సన్స (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A నుయింప్పు అయర్ స్ట్రీటు, మద్రాసు-3

విద్యుచ్ఛక్తి మండలాల పునర్విభజన

కేంద్ర సంస్థ తయారుచేసిన పథకం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రెండుగా చీలే ప్రమాదం

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : ప్రస్తుతం అమలులోవున్న విద్యుచ్ఛక్తి గ్రిడ్ పథకాన్ని, పునర్విభజించాలని కేంద్ర జలవిద్యుత్ సంస్థ తలపెట్టిన కార్యక్రమం అమలు జరిగినట్లయితే ఆంధ్రరాష్ట్రం విద్యుచ్ఛక్తి రంగపరా విషయంలో రెండు చీలికలవుతుంది.

ఈ పథకం అమలులో జరిగేదేమను అందరి ఆమోదం పొందటం అంత తేలికకాదు. కనుక ప్రస్తుతం ఎటువంటి ఆందోళన చెందటం అనవసరమే, అయినా యీ పథకం విషయాలు తెలుసుకొనటం మంచిది. ఇటువంటి పథకాలను అమలుచేయాలని ప్రతిపాదించటంచేత కేంద్రం ఆంధ్రప్రదేశ్‌ను వివిధ విషయాలలో ఎంత చిన్నచూపు చూస్తున్నదో అర్థం అవుతుంది.

ప్రస్తుతం అమలులో దక్షిణ విద్యుచ్ఛక్తి మండలంలో ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, కేరళ రాష్ట్రాలు వున్నాయి.

కేంద్ర జలవిద్యుత్ సంస్థ తలపెట్టిన పథకం ప్రకారం దేశాన్ని ఏడు విద్యుత్‌మండలాలుగా విభజించటం జరుగుతుంది. అవి పశ్చిమ కనుమల మండలం, తూర్పుకనుమల మండలం, సౌరాష్ట్ర మండలం, పశ్చిమహిమాలయ మండలం, మధ్య హిమాలయమండలం, తూర్పు హిమాలయ మండలం, అస్సాం మండలం.

ఆంధ్రరాష్ట్రంకు సంబంధించినంతవరకు యీ రాష్ట్రాన్ని పశ్చిమ కనుమల మండలం, తూర్పు కనుమల మండలాల మధ్య విభజించటం జరుగుతుంది. పశ్చిమ కనుమల మండలంలో, కేరళ, మద్రాసు, మైసూరు, దక్షిణ ఆంధ్ర రాష్ట్రాలు వుంటాయి. తూర్పు కనుమల మండలంలో ఉత్తర ఆంధ్ర, దక్షిణ ఒరిస్సా, తూర్పు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో తూర్పు, మధ్యభాగాలు వుంటాయి.

ఈ నూతన పథకంవలన కలిగే లాభాలను గురించి యింకా స్పష్టంగా ఏదీ తెలియక పోయినప్పటికీ, ఆంధ్రరాష్ట్రానికి మటుకు నష్టమే కలుగుతుందని భావిస్తున్నారు.

ప్రస్తుతం అమలులోవున్న పథకంప్రకారం, దక్షిణమండలంలో హైడ్రో, థెర్మల్ శక్తికి అభివృద్ధికి కావలసిన బొగ్గు, జల విద్యుచ్ఛక్తి పుష్కలంగా వున్నాయి. తలపెట్టిన యీ విభజనవలన ఆంధ్ర దక్షిణప్రాంతంలో జలవిద్యుచ్ఛక్తి ఉత్తరప్రాంతంలోవున్నబొగ్గు వేరుపడినట్లౌతాయని నిపుణుల భావన.

ఈ విభజనవలన పాలనా వ్యవహారాలలో గట్టిచిక్కులు కలిగించటమేగాక టారిఫ్‌లో హెచ్చు తగ్గులు మొదలయినవి కలుగుతాయి.

రాష్ట్రమంతా ఒకే విభాగంగా భావించి ప్రణాళికలు అమలుజరిపే ఈ కాలంలో రాష్ట్రాన్ని యిట్లా విభజించటంవలన ఎన్నలేని చిక్కులు కలుగుతాయని, ప్రణాళికలోని విద్యుచ్ఛక్తి పథకాలు సరిగా అమలుజరగవనీ, రాష్ట్రంలో యిప్పుడు ప్రతిపాదింపబడినరెండు మండలాల మధ్య సమునితసాధించటం కష్టమని నిపుణులు భావిస్తున్నారు.

కేంద్ర జలవిద్యుత్ సంస్థ పంపిన ఈ పథకం యింకా చర్చింపబడలేదని రాష్ట్ర విద్యుత్‌సంస్థ ప్రతినిధి తెలియజేశారు.

'శాంతి ప్రవక్త నెహ్రూ'

హ్యూబర్ట్ హంఫ్రీ జోహార్లు

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 18 : అమెరికా ఉపాధ్యక్షులు శ్రీ హ్యూబర్ట్‌హంఫ్రీ "భూమిపై శాంతి" స్వాతంత్ర్యోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ "మన కాలపు శాంతి దూత"గా అభివర్ణించారు.

"గత దశాబ్దంలో శాంతిపరిరక్షణకై ఎనలేని కృషిచేసిన డాగ్ హామర్షెల్డ్, ఎలియనార్ రూజ్‌వెల్ట్, జాన్ కెన్నెడీ, భారత ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ, పోప్ జాన్ లను మనం ఎన్నటికీ విస్మరించలేము" అన్నారాయన.

"వారందరూ శాంతి దూతలు, శాంతి ప్రవక్తలు. మన తరంవారిని గుర్తు పెట్టుకుంటే ప్రపంచ శాంతిసాధన కలకాలం యదార్థమే అవుతుంది"అని ఉద్ఘాటించారు.

బస్సు యజమానుల రిట్ పై ఆంధ్ర హైకోర్టులో తీర్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 : ఆంధ్రప్రదేశ్ మద్రాసు రాష్ట్రాల మధ్య తిరిగే బస్సులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పన్ను విధించటం చెల్లదంటూ బస్సు లారీల యజమానులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వేసిన రిట్‌పై న్యాయమూర్తి శ్రీ నాయర్ తీర్పు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత జూన్ 29 న ఒక ఆర్డరు జారీచేస్తూ యీ బస్సులు లారీలు 1963 ఏప్రిల్ 1 న తేదీనుండి పన్ను చెల్లించాలని ఆదేశించింది. దీనిపై బస్సు లారీల యజమానులు రిట్‌వేశారు.

తమ తీర్పులో శ్రీ నాయర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీరీతిగా ఉత్తర్వు జారీచేయటం న్యాయసమ్మతమేనని, అయితే 1963 ఏప్రిల్ 1 ఏ తేదీనుండికాక, ఆ ఉత్తర్వు జారీ చేసిన తేదీనుండి పన్ను వసూలు చేయాలనీ ఆదేశించారు.

—:o:—

నిర్బంధితులు సభలో పాల్గొనే అవకాశంలేదు

జాకీర్ హుస్సేన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : చట్టప్రకారం నిర్బంధించబడిన రాజ్యసభ సభ్యులు, సభ సమావేశాలలో పాల్గొనేందుకు తా నెటువంటి చర్య తీసుకోదలచలేదని రాజ్యసభ అధ్యక్షుడు, ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్ తెలియజేశారు.

అంతకుముందు రాజ్యసభ సభ్యుడు శ్రీ వినోదఘోష్ నిర్బంధం గురించి శ్రీ భూపేష్ గుప్త (కమ్యూనిస్టు), శ్రీ సేన్‌గుప్త (యిండిపెండెంట్) రాజ్యసభలో యీ విషయం ప్రస్తావించారు. శ్రీ ఘోష్ బడ్జెటు సమావేశాలలో పాల్గొనేందుకు అవకాశం యివ్వాలని శ్రీ సేన్‌గుప్త కోరారు.

—:o:—

గోవాకు గవర్నర్‌గా శ్రీ డాట్లే నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : శ్రీ కె. ఆర్. డాట్లే, గోవాకు లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమించబడిన కారణంగా శ్రీ వై. డి. గుండీ నియామకాన్ని అధ్యక్షునికి కార్యదర్శిగా ఎటనీ స్వీకారం చేశారు.

జీవన ప్రమాణాలబట్టి కరువుభత్యం మార్పు

ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు భగత్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : మారుతున్న జీవన ప్రమాణాన్నిబట్టి ఉద్యోగస్తుల కరువు భత్యాలను మార్పు చేసే విషయం ప్రభుత్వం పరిశీలనలో వున్నట్లు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో సూచించారు.

దాస్ కమిషన్ నివేదికలో సూచించినట్లు, పెరుగుతున్న ధరల దృష్ట్యా కరువుభత్యాన్ని పరిశీలించే సూత్రం విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని శ్రీ ఎం. ఎలియాస్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ భగత్ పై విషయం తెలియజేశారు. జీవన ప్రమాణాన్ని బట్టి కరువు భత్యం సవరించే పద్ధతి కొన్ని పరిశ్రమలలో వున్న విషయం ఆయన ఉదహరించారు.

"ఈ విషయం పరిశీలనలో వున్నది. దానిలో రాష్ట్ర ప్రభుత్వాలవంటి అనేక సంస్థలు యిమిడివున్నాయి. వాటితో సంప్రతించిన పిమ్మటనే ఒక నిర్ణయం చేయబడుతుంది. రు. 600 నుండి రు. 1200 జీతం లభించే ఉద్యోగుల విషయంలో దాస్ కమిషన్ నివేదికలోని భాగాన్ని ప్రభుత్వం ఆమోదించలేదని శ్రీ పి. సి. బారువా మొదలయినవారు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సమాధానం చెబుతూ తెలియజేశారు. నివేదిక సమర్పించాని కమిషన్‌ను అడిగిన విషయంలో ఈ విషయం లేకపోవటమే ఇందుకు కారణమని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల భత్యాలు పెంచే విషయంలో కేంద్రం బాధ్యత లేదా అని శ్రీ ధిరేన్ భట్టాచార్య, శ్రీ యు. ఎం. త్రివేదీ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ కేంద్రం బాధ్యత కేంద్రం ప్రభుత్వోద్యోగులపైనేనని అయినప్పటికీ గతంలో అనేక సందర్భాలలో కేంద్రం రాష్ట్రాలకు ఉద్యోగుల భత్యాలు పెంపుదలకై అప్పులు ఇచ్చిందనీ, ఇంకా అప్పులు ఇవ్వాలంటే అనేక విషయాలను ఆలోచించాలని అన్నారు.

లోక్‌సభలో బడ్జెటు ప్రతిపాదించే సమయంలో, రాష్ట్రాలకు అదనపు ఋణసహాయం విషయమై తాము పరిశీలించగలమనీ ఆయన అన్నారు.

—:o:—

దక్షిణాదిలోపార్లమెంటు సభ్యుల పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: వివిధ ప్రాంతాలకు చెందిన కొంత మంది పార్లమెంటుసభ్యులు దక్షిణాదిన హిందీ వ్యతిరేక ఆందోళనకు గురియైన ప్రాంతాలలో పర్యటించగలరని తెలుస్తున్నది.

ఈ పర్యటనకు ఇంకా తేదీ నిర్ణయించబడలేదు.

భారత్ - ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య మైత్రీ సంబంధాల పెంపుదల

ఆఫ్ఘన్ ప్రధాని డాక్టర్ యూసఫ్ ఆశాభావం :

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : ఆఫ్ఘనిస్తాన్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ యూసఫ్ భారత్‌లో పర్యటన సిసుత్తం నేడిక్కడకు వచ్చారు తన పర్యటనవల్ల భారత్-ఆఫ్ఘనిస్తానీల మధ్య సంప్రదాయ సిద్ధంగా వస్తున్న మైత్రీ సంబంధాలు మరింతగా దృఢపడగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

డాక్టర్ యూసఫ్‌కు పాలం విమానాశ్రయంవద్ద ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ స్వర్ణసింగ్, ప్రొఫెసర్ హుమయూన్ కబీర్, ఇతర కేంద్ర మంత్రులు స్వాగతం చెప్పారు. రాజధానిలోని పెక్కుమంది ఆఫ్ఘన్ ప్రజలు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

డాక్టర్ యూసఫ్ విమానాశ్రయంనుంచి రాష్ట్రపతి భవన్‌కు వెడుతున్నపుడు వందలాది ప్రజలు దారిపొడవునా బారులుతీరి నిలచి ఆయనను అభినందించారు.

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, డాక్టర్ యూసఫ్‌కు స్వాగతమిస్తూ గతంలో భారత్—ఆఫ్ఘన్ నాయకులు ఉభయ దేశాలతో చేసిన పర్యటనలను గురించి ప్రస్తావించి, ఈ ఉభయ దేశాల మధ్య ఉత్తమ సంబంధాలు నెలకొనగలవని, అవి రోజురోజుకు పటిష్ఠం కాగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

భారత్‌లో పదిరోజుల పర్యటన నిమిత్తం వచ్చిన డాక్టర్ యూ ఫ్‌వెంట ఆయన అర్థికమంత్రి సర్వార్ ఖాసీమ్ రిస్త్రియా కూడా వున్నారు.

భారత్, ఆఫ్ఘనిస్తాన్ ప్రజలు పాత మిత్రులని, వీరు ఎల్లప్పుడు మంచి మిత్రులుగానే వుంటారని శ్రీ శాస్త్రి ఈ సందర్భంలో పేర్కొన్నారు.

అలీన విధానం, శాంతియుత సహజీవనం, ప్రపంచశాంతి సూత్రాలను ఉభయదేశాలు విశ్వసిస్తున్నవని, ప్రస్తుత తరుణంలో మనకు, మానవతకు కూడా అత్యంత ముఖ్యమైనది శాంతి పరిరక్షణ అని శ్రీ శాస్త్రి అన్నారు.

ప్రపంచశాంతికోసం కృషిచేసి, ప్రపంచ ప్రజలంతా శాంతియుతంగా జీవించి, అభివృద్ధి చెందడానికి అవకాశం కల్పించాలని ఆయన చెప్పారు.

డాక్టర్ యూసఫ్ తమ సమాధానంలో భారత ప్రజలకు అఫ్ఘన్ ప్రజల శుభాభినందనలు అందజేశారు.

లోకసభలో కోరం సమస్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : పార్లమెంటు బడ్జెట్ సమావేశం ప్రారంభమైన రెండవ రోజైన నేడు లోకసభలో "కోరం" సమస్య ఎదురైనది.

ఒకదశలో సభ్యులు కోరం పరిరక్షించినదా గంటపేపు సభ వాయిదా వేయవలసి వుంటుందని ఉపసభాపతి శ్రీ కృష్ణమూర్తిరావు హెచ్చరించారు.

సభలో బ్యాంకింగ్ శాసనాలపై చర్చ జరుగుతున్నప్పుడు గంటకాలంలో కోరం లేదని జనసంఘ సభ్యుడు శ్రీ హుకుంచంద్ కచ్‌వాయి నాలుగుసార్లు పేర్కొన్న అనంతరం ఈ హెచ్చరిక చేయబడింది.

సభ మొదటిరోజునే తాను కోరంకోసం ఒక గంటలో మూడుసార్లు "బెల్" మ్రోగించినట్లు ఉపసభాపతి తెలియజేశారు.

సూడాన్ ప్రధాని

ఖర్తూమ్, ఫిబ్రవరి 18 : సూడాన్ ప్రధాన మంత్రి సేర్ ఎస్‌ఖతీమ్ ఖలీఫ్ నేడు తన ప్రభుత్వం రాజీనామాను రాష్ట్ర మండలికి సమర్పించారు.

నెహ్రూ విధానాలు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వివరణ

రాయపూర్, ఫిబ్రవరి 18 : కాంగ్రెస్ పార్టీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించి నెహ్రూ సూచించిన విధానాలను అనుసరించడంలేదన్న విమర్శలలో అర్థంలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడి పత్రికల వారికి చెప్పారు.

విమర్శకులు తమ పరిశీలనను బలపరుస్తూ బుజబుజలు చూపలేదని ఆయన అన్నారు.

కొన్ని ప్రశ్నలకు శ్రీ కామరాజ్ సమాధానమిస్తూ వచ్చే కేరళ ఎన్నికలలో కాంగ్రెస్‌కు విజయావకాశాలు సమృద్ధిగా కలవని చెప్పారు.

ఇటీవల దక్షిణాదిలో జరిగిన హిందీ వ్యతిరేక ఆందోళనవల్ల కాంగ్రెస్ బలంలో ఎట్టి మార్పు రాలేదని ఆయన చెప్పారు.

నిన్న రాత్రి జరిగిన సభలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ శాంతియుత, అహింసాయుత మార్గాల ద్వారా దేశంలో ఆర్థిక విప్లవం తీసుకురావడానికి కాంగ్రెస్ కృత నిశ్చయంతో వున్నదని చెప్పారు.

కాంగ్రెస్‌కు ప్రతిపక్షాలు వ్యతిరేకించవలసిన అవసరమేమి? కాంగ్రెస్ పార్టీ ముందర కింద దారిద్ర్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి వ్యతిరేకించడమని గుర్తించవలసింది గా ఆయన ప్రజలను కోరారు.

రాష్ట్రాల నాయకత్వంలో మార్పు

శ్రీ కామరాజ్ నేడు ఢిల్లీ వెళ్ళడానికి ముందు పత్రికల వారితో మాట్లాడుతూ, సాధారణంగా రాష్ట్రాల నాయకత్వంలో మార్పులు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆలోచించబోదని ప్రకటించారు. కాయకల్పకు సంబంధించి మధ్యప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం, ఇతర పోట్ల కూడా కలవు, అయితే కాంగ్రెస్ నాయకత్వం మాత్రం పరిశీలనలో దాని ఆలోచిస్తోందని ఆయన చెప్పారు.

పండిత శ్రీ గోపాలాచార్యులవారి
ఓషధామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

FREE ONE Swiss WATCH
4 Jewells Radium, Shock-Protected Chrome
Rs.38/-
GUARANTEE 5 YEARS
One watch FREE with order of two watches in Single Packing. Stock Limited
Postage Rs. 2/- Extra
VIJAYA RAJAN WATCH CO.
P.O.BOX.No.3068.BOMBAY-3.

ప్రావిడెంట్ ఫండ్ చట్టం మరో 2 లక్షల మందికి వర్తింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : ప్రావిడెంటు ఫండు చట్టం మరొక రెండు లక్షల మంది కార్మికులకు కూడా వర్తించేలాగా త్వరలో సవరణ జరుగుతుందనీ, కార్మికుల ప్రభుత్వ భీమా పథక సంఘం ప్రావిడెంట్ ఫండును, భీమాను కలపటానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నదనీ, కేంద్ర వ్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు నేడు రాజ్యసభలో ప్రావిడెంటు ఫండు చట్టానికి సవరణపై జరిగిన చర్చలకు సమాధానమిస్తూ చెప్పడించారు.

వివిధ రాష్ట్రాలలో బ్రాంచీలున్న సంస్థలకు, రాయితీలు ఇవ్వటానికి, కేంద్ర ప్రభుత్వానికి అధికారం కలిగేలాగా ప్రావిడెంట్ ఫండు చట్టాన్ని సవరించే బిల్లును, నేడు రాజ్యసభ ఆమోదించింది.

అన్ని సంస్థల వారూ ప్రావిడెంట్ ఫండుకు చెల్లించే వాటాను 6 1/4 నుంచి ఎనిమిది వరకు పెంచాలన్న ప్రతిపాదనను తాము రాష్ట్ర మంత్రుల ముందు పెట్టామనీ, యజమానులు ఫండుకు తమ వాటా సక్రమంగా చెల్లించేట్లు చూడటానికి చర్యలు తీసుకోబడుతున్నాయని ఆయన అన్నారు. ఇతే ఈ చట్టాన్ని చిన్న సంస్థలకు వర్తింప చెయ్యటం సాధ్యం కాకపోవచ్చునన్నారు. రాయితీల విషయంలో ప్రభుత్వం అతి జాగ్రత్తగా వ్యవహరిస్తున్నదన్నారు.

ఈ బిల్లులో ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్, ఎయిర్ ఇండియా ఈ సంస్థలు కూడా కేంద్ర ఆధ్వర్యంలోకి వస్తాయి.

—:o:—

జాతీయ ఆరోగ్యసంస్థ

లండన్, ఫిబ్రవరి 18 : బ్రిటన్‌లోని గ్రూపు వైద్యులందరూ నేషనల్ హెల్త్ సర్వీస్ నుంచి వైదొలగాలన్న సూచనను బ్రిటిష్ మెడికల్ అసోసియేషన్ యొక్క కౌన్సిల్ నేడు ఆమోదించింది.

డాక్టర్ల జీతాలను పదిలక్షల 18 మిలియన్ పౌండ్లకు పెంచాలన్న వారి కోరికను విరాకరించి ప్రభుత్వం ఐదున్నర మిలియన్లే పెంచినందుకు నిరసనగా బ్రిటిష్ మెడికల్ అసోషియేషన్ తాలూకు వైద్య సేవా సంఘం ఈ సూచనను చేసింది.

"చైనాకు పోటీగా అణ్వస్త్రాలు నిర్మించకండి"

ఆసియా రాజ్యాలకు హ్యూబర్ట్ హంఫ్రీ విజ్ఞప్తి

న్యూయార్క్, ఫిబ్రవరి 18 : అమెరికా ఉపాధ్యక్షులు శ్రీ హ్యూబర్ట్, హంఫ్రీ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ హాలులో నేటిరాత్రి ఏర్పాటైన "భూమిపై శాంతి" స్వాతంత్ర్యోత్సవంలో ప్రసంగిస్తూ చైనాను చూసి కలిగే అణుబాంబుల క్లబ్బులో చేరాలనే ఉబలాటాన్ని, ఆధునిక ఆసియారాజ్యాలు విడనాడాలని విజ్ఞప్తి చేశారు.

అణ్వస్త్రాల పోటిని నివారించటానికి, ఆసియాలో విస్తృతంగా అణ్వాయుధాల ఉత్పత్తిని నివారించటమే వెంటనే తీసుకోవలసిన చర్య అని ఆయన ఉద్ఘాటించారు

వియత్నాంలో అమెరికా అనుసరిస్తున్న విధానాన్ని గురించి చెబుతూ, "అమెరికా వియత్నాంలో దురాక్రమణను నిరోధించి తీరుతుందనీ, అగ్నేయాసియాలో అమెరికా గమ్యం 1954; 1962 జెనీవా సమావేశాలనాడు ఏమిటో, నేడూ అదేనని, వియత్నాం ప్రజలకు శాంతి స్వాతంత్ర్యాలను కాపాడటమే మా ధ్యేయమని కూడా ఆయన ఉద్ఘాటించారు."

అట్లాంటిక్ అణ్వాస్త్ర దళం ఏర్పాటు

లండన్, ఫిబ్రవరి 18 : అట్లాంటిక్ రాజ్యాల అణ్వస్త్రదళాన్ని గురించి చర్చించేటందుకై త్వరలో "నాటో" దేశాల సమావేశం ఏర్పాటు కావాలని బ్రిటన్ పర్యావరణశాఖ మంత్రికి సూచించినవని అధికారులు నేడిక్కడ తెలియజేశారు.

ఈ సమావేశం అధికారస్థాయిలో జరగాలని బ్రిటన్ కోరుతున్నది. ఈ సమావేశం జరిగే స్థలం, సమయం ఇంకా నిర్ణయించబడలేదు.

అయితే ఎథేన్సులో జూన్‌లో జరిగే ప్రధాని విల్సన్ చర్చలు అయిన తర్వాత ఈ సమావేశం జరగాలని అధికారులు తెల్పారు.

కైరా డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్.

కైరా కో-ఆపరేటివ్ దీనిని నిర్వహించుచున్నది:

అమూల్ నెయ్యి, అత్యుత్తమ వంట సాధనగా సాంప్రదాయానుసారం స్వీకరించబడిన నెయ్యి మంచిదిగా వుండాలంటే శుద్ధమైనదిగా వుండాలి. కైరా కో-ఆప్. శుద్ధతకు గ్యారంటీ ఇవ్వబడిన నెయ్యిని తయారుచేస్తారు— అదే అమూల్ నెయ్యి, అమూల్ నెయ్యి ఆసియాలో కెల్లా చాలా పెద్దదైన అధునాతన డైరీ ఫ్యాక్టరీయందు తయారు చేయబడుతున్నది. 65,000 రైతు-సభ్యులుగల కైరా కో-ఆప్. తన అసాధారణమైన పెంపు, అభివృద్ధులకు, గర్వించవచ్చును. ఈ అభివృద్ధియే నిజంగా కో-ఆపరేటివ్ కృషికి అమోఘ నిదర్శనం.

కైరా జిల్లా సహకార పాల ఉత్పత్తి సంఘం
పాలవల్ల నవజీవనం లభించే కేంద్రం

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd. by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone; Vijayawada 272 & 2600.